# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 23, మార్చి 2025 | 16 పేజీలు




## సీతారాముల కళ్యాణోత్సవానికి మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం



16లో..

స్టాలిన్ సర్కార్ లిక్కర్ స్కాంకు పాల్పడింది

కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే

అకాల వర్షాలతో రైతులకు తీరని నష్టం వాటిల్లింది

2లో..



# డీలిమిటేషన్‌పై నిర్ణయమే జరగలేదు

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్, ప్రభాతవార్త: డీలిమిటేషన్ పేరుతో చెన్నైలో స్టాలిన్ అధ్యక్షతన జరిగేది దొంగల ముఠా సమావేశమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. "ఆ సమావేశంలో పాల్గొనే పార్టీలు లిక్కర్ దందాతో దొరికినోళ్లే, స్టాలిన్ ప్రభుత్వం కూడా రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాంకు పాల్పడిందన్నారు. ప్రజలు స్టాలిన్ ప్రభుత్వంతో విసిగిపోయారని తెలిపారు. తెలంగాణలోనూ అవినీతి పాలన,6 గ్యారంటీల పేరుతో చేసిన మోసాలవల్ల జనం కాంగ్రెస్ అంటేనే అసహ్యించుకుంటున్నారని చెప్పారు. గత పదేళ్ల పాలనలో చేసిన అవినీతి స్కాంల నుండి తప్పించుకునేందుకే బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తోందన్నారు. రెండు పార్టీలు ఒక్కటేనన్న విషయం మరోసారి రుజువైందన్నారు.

ఆయా పార్టీలన్నీ డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై బురదచల్లుతూ స్వార్ధ రాజకీయాలు చేస్తున్నాయన్నారు. అసలు డిలిమిటేషన్ పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదన్నారు. గైడ్ లైన్స్ కూడా రూపొందించిన అంశంపై అవాకులు చవాకులు పేలడం సిగ్గు చేటన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్ పార్టీల తీరు 'ఆలు లేదు.. చూలు లేదు.. అల్లుడి పేరు సోమలింగం"అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. శనివారం కరీంనగర్ లోని చామనపల్లిలో బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు..చెన్నైలో డీఎంకే ఆధ్వర్యంలో జరుగుతున్న డీలిమిటేషన్ మీటింగ్ తీరును తీవ్రస్థాయిలో తప్పుపట్టారు. దోచుకున్నది దాచుకోవడానికి, అవినీతి స్కాంల నుండి బయటపడే దానిపైనే చెన్నైలో స్టాలిన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగిందని ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గే ప్రసక్తే ఉండదని పార్లమెంట్ లోనే కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సంజయ్ గుర్తు చేశారు.



2లో..

# అకాల వర్షం అపార నష్టం

చేతికొచ్చిన పంట నేల రాలడంతో రైతులు ఆందోళన

10 మండలాలు, 45 గ్రామాలలో తీవ్ర వడగళ్ల వాన

జిల్లాలో 3376 ఎకరాలలో 2138 మంది రైతుల పంట నష్టం

వరి పంట నష్టం 1836 ఎకరాలలో

మొక్కజొన్న పంట నష్టం 1507 ఎకరాలలో

నువ్వుల పంట నష్టం 33 ఎకరాలలో

ప్రభుత్వం పంట నష్టపరిహారం అందజేయాలని రైతులు వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఎండనక వాననక అరుగాలం శ్రమించి చేతికి వచ్చిన పంటలు గాలి దుమారం, వడగళ్ల వానతో నేలమట్టం కావడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్షలలో పెట్టుబడి పెట్టి 20 రోజులలో చేతికి రావడానికి సిద్ధంగా ఉన్న వరి పంట,మొక్కజొన్న ,నువ్వుల పంటలు శుక్రవారం మధ్యాహ్నం రాత్రి గాలి బీభత్సం, వడగళ్ల వాన కురవడంతో పంటలు నీలమట్టం కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపాలిటీ ఉండగా 20 మండలాలు ఉన్నాయి. కాగా శుక్రవారం మధ్యాహ్నం రాత్రి అకస్మాత్తుగా గాలి దుమారంతో పాటు వడగళ్ల వాన కురవడం రాయపట్నం, జగిత్యాల, ధర్మపురి తదితర ప్రాంతాలలో రాళ్ల తో వర్షం కురిసింది.

2లో..

# వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ట్రాలీ బోల్తా



## ముగ్గురి పరిస్థితి విషమం

మంథని ప్రభాతవార్త : పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు శనివారం ఉదయం వ్యవసాయ కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ ట్రాలీ అదుపుతప్పి బోల్తాపడింది. 16 మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికుల సహాయంతో పోలీసులు మంథనిలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. గాయపడినవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు.

2లో..

# డీలిమిటేషన్‌పై నిర్ణయమే జరగలేదు

మొదటి పేజీ తరువాయి..

దక్షిణాదికి అన్యాయం జరుగుతోందంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టాల నుకుంటున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు చేసినా దక్షి ణాదిలో వికసించేది కమలమేనని ఉద్ఘాటించారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే గతంలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. తాను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు చేపట్టబోతున్నానంటూ జరుగుతున్న ప్రచారమంతా ఒట్టిదేనని చెప్పారు. "నేను రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో లేను. జాతీయ నాయకత్వం,ప్రధానమంత్రి మోదీ, నాకు కేంద్ర మంత్రి బాధ్యతలు అప్పగించారు. మీడియా, సోషల్ మీడియాలో జరిగే ప్రచారాన్ని నమ్మొద్దు. రాష్ట్ర అధ్యక్ష పదవిపై జరుగుతున్న ప్రచారమంతా ఒట్టిదే. ఎందుకంటే జాతీయ నాయకత్వం ఇంకా ఏ నిర్ణయమూ తీసుకోలేదు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా అమలు చేయడమే క్రమశిక్షణ కలిగిన బీజేపీ కార్యకర్తల పని"అని పేర్కొన్నారు. తాను గతంలోనే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశానని, కార్యకర్తలతో కలిసి అనేక పోరాటాలు చేశానని చెప్పుకొచ్చారు. 8 ఎంపీ, 8 ఎమ్మెల్యే, 3 ఎమ్మెల్సీ సీట్లతో బీజేపీ రాష్ట్రంలో బలంగా ఉందన్నారు. కేసీఆర్ మళ్లీ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పబోతున్నారంటూ మాజీమంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను బండి సంజయ్ తనదైన శైలిలో తిప్పికొట్టారు. "మహారాష్ట్ర ఎన్నికల టైంలో ఇట్లనే మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సంచులు పంపి ఇట్లనే మాట్లాడారు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పడం ఇక కల్ల"అని వ్యాఖ్యానించారు.రాజకీయాలు మాని, రైతులను ఆదుకోవలన్నారు.జిల్లాలో అకాలవర్షాలతో రైతులకు తీరని నష్టం వాటిల్లిందన్నారు.కరీంనగర్ లోని చామన్ పల్లిలో అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను పరిశీలించారు.. తక్షణమే పంట నష్టంపై అంచనా వేసి నివేదిక ఇవ్వండన్నారు. రైతులకు యుద్ధ ప్రాతిపదికన నష్ట పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు..





# వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ట్రాలీ బోల్తా





మొదటి పేజీ తరువాయి..

బట్టుపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మల్లారంలో మిర్చి ఏరేందుకు టాటా ఏసీ వాహనంలో బయలుదేరారు. ఈ క్రమంలో మంథని కాటారం ప్రధాన రహదారిపై నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ట్రాలీ స్టీరింగ్ రాడ్డు ఊడిపోవడంతో అదుపుతప్పి బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న 16 మంది కూలీలకు తీవ్రంగా గాయాలయ్యాయి. వారిలో బొందల కిష్టమ్మ, అప్పల శైలజ, అప్పల వనిత పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. మిగిలినవారిని గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్లకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అకాల వర్షం అపార నష్టం





ఈ వర్షంతో జిల్లాలో ని10 మండలాలలో అని 43 గ్రామాలలో 3376 ఎకరాలలో, 2138 మంది రైతులకు సంబంధించిన వరి ,మొక్కజొన్న, నువ్వుల పంటలు నేలమట్టం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . జగిత్యాల జిల్లాలోని నే లమట్టమైన వరి ,మొక్కజొన్న, నువ్వుల పంటలు ధర్మపురి మండలంలో 2 గ్రామాలలో 1450 ఎకరాల వరి పంట నష్టం , నష్టపోయిన రైతులు 810 మంది, మొక్కజొన్న 45 ఎకరాలలో 25 మంది రైతులు నష్టపోయారు. సారంగాపూర్ మండలం 1 గ్రామం వరి పంట 4 ఎకరాలు, నష్టపోయిన రైతులు 3, మొక్కజొన్న 14 ఎకరాలు నష్టపోయిన రైతులు 8 ,పెగడపల్లి మండలం 4 గ్రామాలు వరి పంట 12 ఎకరాలు ,నష్టపోయిన రైతులు 20 మంది, మొక్కజొన్న 80 ఎకరాలు నష్టపోయిన రైతులు 55 మంది ,నువ్వులు మూడు ఎకరాలు నష్టపోయిన రైతులు 6 మంది ,బుగ్గారం మండలం 4 గ్రామాలు వరి పంట పది ఎకరాలు, నష్టపోయిన రైతులు 4, మొక్కజొన్న 247 ఎకరాలు నష్టపోయిన రైతులు164 మంది ,ఎండపల్లి మండలం గ్రామాలు ఆరు వరి పంట 23 ఎకరాలు, నష్టపోయిన రైతులు 39 మంది,మొక్కజొన్న 100 ఎకరాలు నష్టపోయిన రైతులు 98 మంది, మేడిపల్లి మండలం 3 గ్రామాలు మొక్కజొన్న 5 ఎకరాలు నష్టపోయిన రైతులు 4, వెలగటూరు మండలం మూడు గ్రామాలు వరి పంట 260 ఎకరాలు ,నష్టపోయిన రైతులు 157 ,మొక్కజొన్న 10 ఎకరాలు 5 రైతుల నష్టపోయారు ,బీర్పూర్ మండలం 1 గ్రామం వరి పంట 2 ఎకరాలు నష్టపోయిన రైతులు 2, మొక్కజొన్న 6 ఎకరాలు నష్టపోయిన రైతులు 5 ,జగిత్యాల రూరల్ 8 గ్రామాలు మొక్కజొన్న 735 ఎకరాలు 513 మంది రైతులు నష్టపోయారు ,గొల్లపల్లి మండలం 11 గ్రామాలు వరి పంట 75 ఎకరాలు నష్టపోయిన రైతులు 36 ,మొక్కజొన్న 260 ఎకరాలు నష్టపోయిన రైతులు 160, నువ్వులు 30 ఎకరాలు నష్టపోయిన రైతులు 24 మంది ఉన్నారు .జిల్లా వ్యాప్తంగా 43 గ్రామాలలో వరి పంట 1836 ఎకరాలలో 1071 మంది రైతులు నష్టపోయారు మొక్కజొన్న 1507 ఎకరాలలో 1037 మంది రైతులు నష్టపోయారు నువ్వుల పంట 33 ఎకరాలలో 30 మంది రైతులు నష్టపోయారు 10 మండలాలలో 3376 ఎకరాలలో 2138 మంది రైతులు వరి, మొక్కజొన్న నువ్వుల పంటలు వేయగా తీవ్రంగా నష్టపోయారు.

వ్యవసాయ పెట్టుబడులకు అప్పులు తెచ్చి విత్తనాలు ఎరువులు, పెస్టిసైడ్స్, కూలీలు పంటలకు లక్షల్లో పెట్టుబడి పెట్టామని 15 నుండి 20 రోజుల అయితే పంట ఇంటికి వచ్చేదని ఈ అకాల వర్షం గాలి బీభత్సం వడగళ్ల వానతో చేతిదాకా వచ్చిన పంట నష్టపోవడం పంట పెట్టుబడుకు తెచ్చిన అప్పులు ఎలా తీర్చేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

పంటల పెట్టుబడికి తెచ్చిన అప్పులు ఎలా తీర్చేదని చేతికి వచ్చిన పంట నే లమట్టం కావడంతో ఏం చేయాలో అర్థం కావడం లేదని ప్రభుత్వం స్పందించి పంట నష్టపరిహారం వెంటనే అందజేయాలని రైతులు కోరుతున్నారు.

**పంట నష్ట పరిహార నివేదికను ప్రభుత్వానికి అందజేస్తాం..**

**వి భాస్కర్ : జిల్లా వ్యవసాయ అధికారి జగిత్యాల జిల్లా.**



జగిత్యాల జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం, రాత్రి గాలి దుమారం వడగళ్లతో వర్షం పడగా జిల్లాలోని 10 మండలాలు, 43 గ్రామాలలో లలో తీవ్ర పంట నష్టం జరిగింది. వరి పంట 1836 ఎకరాలలో, మొక్కజొన్న పంట ఒక 1 507 ఎకరాలలో, నువ్వుల పంట 33 ఎకరాలలో తీవ్ర నష్టం జరగగా జిల్లాలో 3376 ఎకరాలలో , 2138 మంది రైతులు సంబంధించిన పంటలు తీవ్రంగా నష్టం జరిగాయి. జిల్లాలో పంట నష్టం జరిగిన ప్రాంతాలు శనివారం సంబంధిత అధికారులతో పరిశీలించామని పంటల నష్టం నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేయనున్నట్లు పేర్కొన్నారు.









# మాధకద్రవ్యాల వినియోగం చట్ట వ్యతిరేకం

**-గంజాయి అమ్ముతున్న యువకుడి అరెస్ట్**

**-300 గ్రాముల గంజాయి స్వాధీనం**

**సిఐ నిరంజన్ రెడ్డి**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మాధకద్రవ్యాల వినియోగం చట్టవ్యతిరేకమని, అందులో భాగంగా గంజాయి అమ్మినా, కొన్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మెటుపల్లి సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు.మెటుపల్లి పోలీసు సర్కిల్ కార్యాలయంలో సిఐ నిరంజన్ రెడ్డి శనివారం విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే.. మండలం లోని మేడిపల్లి గ్రామ శివారులో ఇబ్రహింపట్నం ఎస్ ఐ అనిల్ శనివారం తన సిబ్బంది తో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా..గంజాయి అమ్మడానికి వెళుతున్న కొరుట్ల కు చెందిన పొగుల అజయ్ అనే యువకున్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సిఐ తెలిపారు.అజయ్ అనే వ్యక్తి నిజామబాద్ వైపు నుండి మెట్పల్లి వైపు మోటార్ సైకిల్ పై వస్తు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా.. వెంటనే పోలీసులు అతన్ని వెంబడించి పట్టుకున్నారు. విచారణలో ఆ యువకుడు గంజాయి అమ్ముతున్నట్లు తేలగా,అతని వద్ద నుండి 300 గ్రాముల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ. 15,000/ ఉంటుందని, నిందితుడు అజయ్ మహారాష్ట్రలోని నాందేడ్ కు చెందిన మొహమ్మద్ అజార్ అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి, వాటిని చిన్న చిన్న ప్యాకెట్ లు గా చేసి కోరుట్ల,మెట్పల్లి చుట్టుపక్కల గ్రామాలలో అధిక ధరకు అమ్ముతున్నట్లు తెలిపాడు. గతంలో కూడా కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఇతనిపై ఒక గంజాయి కేసు,ఇతర రెండు కేసులలో జైలుకు వెళ్ళినట్లు అతను ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై ఇబ్రహింపట్నం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు,ఈ కేసులో అజయ్ అనే వ్యక్తికి గంజాయి అమ్మిన మరొక నిందితుడు పరారీలో ఉన్నట్లు, అతన్ని త్వరలోనే పట్టుకొని కోర్టులో హాజరు పరుస్తాము అని సి.ఐ. ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

# 50 మందికి జరిమానా... 41 మందికి జైలు శిక్ష

**- మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు**

**- వేములవాడ పట్టణ ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్**

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 91 మందిలో 50 మందికి జరిమానా, 41 మందికి జైలు శిక్ష, జరిమానా పడింది. గత 14 రోజులుగా పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా, ఈ తనిఖీల్లో 91 మంది పట్టుబడ్డారని ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్ తెలిపారు. శనివారం వేములవాడల పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ ఎస్ఐ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించి, అనంతరం కోర్టులో ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. పట్టుబడ్డ వారిలో ఇద్దరికి 7 రోజుల జైలు శిక్ష, 7 గురికి మూడు రోజుల జైలు శిక్ష, ఐదుగురికి ఐదు రోజుల జైలు శిక్ష, 27మందికి రెండు రోజుల జైలు శిక్ష, అదేవిధంగా అందరికీ కలిపి 1,99,600 రూపాయల జరిమానా విధిస్తూ వేములవాడ జెఎఫ్‌సిఎం మెజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పును వెల్లడించినట్లు ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్ వివరించారు. ప్రతి రోజూ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి వారి తల్లిదండ్రులు, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్‌లో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశాలకు, పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతాయని, ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమ, నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉరివేసుకొని మహిళ మృతి

జూలపల్లి,ప్రభాతవార్త:

వివరాల్లోకి వెళ్తే తేలుకుంట గ్రామానికి చెందిన మేకల పద్మ ,భర్త తిరుపతి,48సం,, కులం తెనుగు, తేలుకుంట గ్రామం అను ఆమెకు ఒక కొడుకు,ఒక కూతురు సంతానం కలరు.కూతురుకి వివాహం అయి అత్తవారింటి వద్ద ఉంటుంది.ఆమె భర్త ఆయన తిరుపతి దాదాపు 13 సంవత్సరాల క్రితం బ్రతుకుతెరువు నుంచి మలేషియా దేశం వెళ్లి 11 నెలల క్రితం ఇండియాకు తిరిగి వచ్చినాడు, తర్వాత దాదాపు నెల రోజుల నుండి విపరీతమైన జ్వరం వచ్చి తగ్గకపోవడంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అక్కడి నుండి వారికి తెలిసిన కరీంనగర్లోని ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి చూపించుకోగా అక్కడ తిరుపతికి టీబి ఉన్నట్లు నిర్ధారించి విదేశాలకు వెళ్లి వచ్చినాడు కావున మిగతా రక్త పరీక్షలు కూడా చేయించుకోవాలని డాక్టర్లు సూచించగా అందుకు తిరుపతి ఒప్పుకోకపోవడంతో పలుమార్లు మృతురాలు చెప్పిన వినకపోవడంతో మానసికంగా కుమిలిపోయి జీవితంపై విరక్తి చెంది తన భర్త టెస్టులకు నిరాకరిస్తున్నాడని మనస్థాపన చెంది తేదీ 21.03.2025 రోజున సాయంత్రం 5 గంటల సమయంలో పురుగుల మందు తాగి అనంతరం ఇంట్లోని వాసానికి చీర పేగుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని మృతురాలు యొక్క భర్త అయిన తిరుపతి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనదని జూలపల్లి ఎస్సై సిహెచ్. సనత్ కుమార్ తెలపడం జరిగింది.

## నీటి వినియోగంపై అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త:

ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్టీపీసీలో నీటి వినియోగంపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ ఈడి చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ నీటి వినియోగం పట్ల అవగాహన పెంచుకొని బొట్టు బొట్టును పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎంలు అలోక్ కె త్రిపాఠి, ఎఆర్ డాస్, కెసి సింఘా రాయ్ తదితరులున్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడ్డ వ్యక్తిపై కేసు నమోదు

**– సిఐ హరికృష్ణ**

కమలాపూర్, ప్రభాత వార్త:

విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు శనివారం సిఐ హరికృష్ణ సిబ్బందితో కలిసి కమలాపూర్ మండలంలోని నేరెళ్ల గ్రామ వాగును సందర్శించి దర్యాప్తు నిర్వహించారు. ఈ దర్యాప్తులో సిఐ హరికృష్ణ నేరెళ్ల గ్రామానికి చెందిన గోల్కొండ లక్ష్మిపతి రెడ్ హ్యాండెడ్ గా అతను ఎటువంటి అనుమతి లేకుండా ఇసుకను చట్ట విరుద్ధంగా సంగ్రహించి రవాణా చేస్తున్నప్పుడు పట్టుకున్నారు. లక్ష్మిపతి పై కేసు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ పేర్కొన్నారు. భవిష్యత్తులో అక్రమ ఇసుక మైనింగ్ కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని సిఐ హరికృష్ణ హెచ్చరించారు.

## అస్వస్థతకు గురై ఉపాధి కూలి మృతి

**- ఎన్గల్ లో విషాదం**

చందుర్తి,మార్చి 22: ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన పసుల లచ్చయ్య (60)శనివారం అస్వస్థతకు గురై మృతి చెందాడు.రోజువారి ఉపాధి హామీ కూలి పనుల్లో భాగంగా పనుల్లోకి వెళ్లిన లచ్చయ్య పనులు చేస్తుండగా తీవ్ర అస్వస్థతకు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు కూలీలు తెలిపారు. గమనించిన స్థానికులు అంబులెన్స్ ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతునికి భార్య రాజేశ్వరి కుమారుడు,కూతురు ఉన్నారు.ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందిస్తామని ఎంపీడీవో ప్రదీప్ కుమార్,ఏపీవో రాజయ్య తెలిపారు, ఈ విషయమైనా వైద్యాధికారి వేదచారి మాట్లాడుతూ లచ్చయ్య మృతికి గల కారణాలు పోస్టుమార్టం లో తెలుస్తాయ

# నేరాలు-దారుణాలు

## వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ట్రాలీ బోల్తా

**ముగ్గురి పరిస్థితి విషమం**

మంథని రూరల్ ప్రభాతవార్త:





పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు శనివారం ఉదయం వ్యవసాయ కూలీలతో వెళ్తున్న టాటా ఏసి ట్రాలీ అదుపుతప్పి బోల్తాపడింది. 16 మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికుల సహాయంతో పోలీసులు మంథనిలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. గాయపడినవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. బట్టుపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మల్లారంలో మిర్చి ఏరేందుకు టాటా ఏసీ వాహనంలో బయలుదేరారు. ఈ క్రమంలో మంథని కాటారం ప్రధాన రహదారిపై నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ట్రాలీ స్టీరింగ్ రాడ్డు ఉడిపోవడంతో అదుపుతప్పి బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న 16 మంది కూలీలకు తీవ్రంగా గాయాలయ్యాయి. వారిలో బొందల కిష్టమ్మ, అప్పల శైలజ, అప్పల వనిత పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. మిగిలినవారిని గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటళ్లకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పిడుగుపాటుకు గేదె మృతి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ హైదర్ పల్లి గ్రామంలో విషాదం చోటు చేసుకుందిపడస వెంకటి అనే రైతుకు చెందిన సుమారు ఒక లక్ష రూపాయల విలువ గల గేదే గత రాత్రి వడగాళ్ల వాన వలన పిడుగు పాటుకు మృతి చెందడంతో పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందూకూరి పూర్ణ చందర్ గ్రామ కార్యదర్శి శంకర్ వెళ్ళి పిడుగుపాటుకు మృతి చెందిన గేదెను పరిశీలించారు తనకు నష్టపరిహారం ఇప్పించాల్సిందిగా రైతు కోరాడు

## కంటి అద్దాల పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ బ్లైండ్ నెస్, రాష్ట్రీయ బాలల స్వస్థత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సం యుక్త కార్యక్రమాల్లో భాగంగా కాలనీలోని సెక్టార్ 3 సింగరేణి ఉన్నత పాఠశాలలోని 5 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం కంటి వైద్య పరీక్షలు నిర్వ హిం చారు. ఈ సంద ర్భంగా దృష్టి లోపంనకు గల కారణాలు, చిన్న వయస్సులో గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలు విద్యార్థులకు వివరిం చారు. . అదే విధంగా దృష్టి లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి కంటి అద్దాల పంపిణీ చేశారు.

**టెండర్ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, జగిత్యాల పట్టణం బ్రాహ్మణ వీధిలోని శ్రీరామ మందిరం కు చెందిన గొల్లపల్లి రోడ్డు లోని సర్వేనెంబర్ 477 లోని 8 గుంటల స్థలం చిరు వ్యాపారాలకు వేలం ద్వారా తేది 01/04/2025 నుండి 31/ 03/ 2028 వరకు అద్దెకు ఇచ్చుటకు నిర్ణయించడం జరిగినది. ఇట్టి వేలం 26/03 2025 బుధవారం రోజున ఉదయం 11 గంటలకు నిర్వహించబడును. వేలంలో పాల్గొనేవారు ఉదయం 9:00 కు రూ 25 000/ వేల ధరవత్తు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలి. ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంకు అడ్వాన్స్ ఎక్కు తీసుకొని రావాలి.

టెండర్ ప్రారంభించే సమయంలో
లీజు షరతులు ప్రకటించబడును.
ఏదేని పరిస్థితులలో టెండర్ రద్దుచేయు
అధికారం నిర్వాహులదే.
ఇట్లు/-
కార్యనిర్వాహణ అధికారి,దేవాదాయశాఖ
శ్రీరామ మందిరం జగిత్యాల.

# జమిలి ఎన్నికల విధానానికి సిపిఐ వ్యతిరేకం

సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**కోరుట్ల, ప్రభాత వార్త** జమిలి ఎన్నికలు నిర్వహణ కేంద్ర ప్రభుత్వ విధానానికి సిపిఐ వ్యతిరేకమని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జగిత్యాల జిల్లా కమిటీ సమావేశం కోరుట్ల డివిజన్లోని సి. ప్రభాకర్ భవన్లో శనివారం రోజున జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత జనాభా ప్రతిపాదికన పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన జరిగినట్లయితే దక్షి ణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గి ఉత్తరాది రాష్ట్రాల అజమాసి పెరిగి నష్ట పోతారన్నారు. దేశంలో నక్స నిజాన్ని కమ్యూనిస్టులను రూపుమాపే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దేశంలో ఆర్ఎస్ఎస్, బిజెపి చేస్తున్న అరాచకాలను ప్రశ్నిస్తున్న అభ్యుదయ వాదులను కమ్యూనిస్టులను అణిచి వేసే విధానాలు సరికావన్నారు. రాష్ట్ర బడ్జెట్ విషయానికొస్తే 7 లక్షల కోట్ల అప్పు ఉన్నప్పటికీ ప్రభుత్వం 3 లక్షల కోట్లపై చిలుకు బడ్జెట్ను ప్రవేశపెట్టడంతో పాటు సంక్షేమ పథకాలకు కొంతమెరైన కేటాయింపులు జరగడం శుభ సూచకం అన్నారు. అంకెల గారిడికి పరిమితం కాకుండా ఆయా పథకాలకు సంబంధించిన కేటాయింపులు సక్రమంగా అమలు జరిగితే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. పేద ప్రజలను కిందిస్థాయి ఉద్యోగులైన మున్సిపల్ గ్రామపంచాయతీ అంగన్వాడి మధ్యాహ్న భోజన పథకం లాంటి పేద ఉద్యోగులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పని చేయాలని విజ్ఞప్తి చేశారు. శాసనసభలో ఎస్సీ వర్గీకరణ చట్టభద్రత



కల్పించడాన్ని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వర్తింపునకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. ఏప్రిల్, మే నెలలో గ్రామ మండల సిపిఐ మహాసభలు పూర్తి చేసుకొని జిల్లా మహాసభలు జూన్ 5న జగిత్యాల జిల్లా కేంద్రంలో తరుపున తీర్మానించారు. ఈనెల 23న భగత్ సింగ్ వర్ధంతిని అన్నిచోట్ల ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నేతలు వెన్న సురేష్, సిపిఐ రాష్ట్ర మాజీ కమిటీ సభ్యులు చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, కార్యదర్శి ఎండి ముక్రం, బీడీ కార్మిక సంఘం నేతలు కొక్కుల శాంత, ఎన్నం రాధా, మునుగోరు హనుమంతు, మహమ్మద్ మోలానా, ఎండి ఉస్మాన్, అక్ర మ్ పా ష, ఎండి ఉస్మాన్, వెన్న మహేష్, గుర్రాల భూమేశ్వర్, సాంబార్ మహేష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



## బెట్టింగ్ యాప్స్ ని నిషేధించాలి

కోరుట్ల, ప్రభాత వార్త



బెట్టింగ్ యాప్స్ వాళ్ల ప్రతిరోజు పదుల సంఖ్యలో మరణాలు సంభ విస్తున్నాయని, బెట్టింగ్ యాప్స్ ని నిషేధించాలని మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్ అన్నారు.. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు దేశంలో కొన్ని లక్షల్లో కేవలం బెట్టింగ్ కారణంగానే ఆత్మహత్యలు చేసుకున్నా సందర్భాలు కూడా ఉన్నాయని, ఇల్లీగల్ బెట్టింగ్ సైట్లు ప్రమోట్ చేసిన ప్రకాష్ రాజ్ లాంటి సినీ ప్రముఖులను, ఇతర వ్యక్తులను చట్టపరంగా శిక్షించాలన్నారు. బెట్టింగ్స్ కారణంగా చాలామంది యువత నాశనం అయిపోతున్నారని, ఒకానొక సమయంలో ఆత్మహత్యలు కూడా చేసుకునే సందర్భాలకు దిగజారిపోయారని ఎన్నో కాబట్టి బెట్టింగ్ అప్లికేషన్ డౌన్లోడ్ చేయవద్దన్నారు. బెట్టింగ్ ప్రకటనలకు కూడా చాలా దూరంగా యువత ఉండాలని,పోలీస్ అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ నియామకం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఎన్ హెచ్ ఆర్ సి కోరుట్ల పట్టణ అధ్యక్షునిగా ఆదిపెల్లి మహేష్ గౌడ్, కోరుట్ల మండల అధ్యక్షుడిగా మిట్టపల్లి గణేష్ లు నియమితులు అయ్యారు. ఈ నియమానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ళ భద్రయ్య, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కోల రాజేశం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## మన్నెగూడెం పల్లగుట్టపైన నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాలకు విరాళాలు

భీమారం, ప్రభాతవార్త



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలోని పల్లగుట్టపై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న దేవాలయాలకు మన్నెగూడెం గ్రామానికి చెందిన గోనె శ్రీహరి (కటిన్ టేలర్) రూ.51వేలు, కటుకం సురేందర్ (టీచర్) రూ. 25వేలు 116 రూపాయలు ఆలయాల నిర్మాణం కోసం విరాళముగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యారావు, మాజీ సర్పంచ్ తేలు నరేష్, గురు స్వామి, కొండ కిషన్ గౌడ్, సూర్యా మెడికల్ రమేష్, గూడూరి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని గౌతమ్ హై స్కూల్ కు చెందిన స్కూల్ బస్సు ట్రాన్స్ఫార్మర్ ఢీకొనగా స్కూల్ బస్సులో పిల్లలు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వివరాల ప్రకారం స్థానిక గౌరవం హైస్కూల్ కు చెందిన స్కూల్ బస్సు కోరుట్ల నుంచి వెంకటాపూర్ వైపు వెళుతుంది. ఈ క్రమంలో యాక్సిస్ బ్యాంకు ముందు భాగంలో అదుపుతప్పి ట్రాన్స్ఫార్మర్ గద్దెను ఢీకొంది. దీంతో గద్దపై ఉన్న ట్రాన్స్ఫార్మర్ బస్సు పై పడటంతో బస్సు డ్రైవర్ కు గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు డ్రైవర్ను ఆసుపత్రికి పంపించి చికిత్స అందించారు. స్కూల్ బస్సులన్నింటికీ కచ్చితంగా ఫిట్నెస్ కలిగి ఉండాలని, ఇలాంటి ప్రమాదాలు జరగకుండా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఆర్టీవో అధికారులు స్కూలు బస్సులు అన్నింటిని తప్పనిసరిగా పరిశీలించి వాటికి ఫిట్నెస్ నిర్వహించాలని, ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులకు జరిమానాలు విధించి, సీజ్ చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు

## వైద్య శాఖ సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్.

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్య శాఖ పద్దులపై శనివారం అసెంబ్లీలో



చర్చ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గానికి చెందిన వైద్య శాఖ సమస్యలను మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లగా..ఆయన సానుకూలంగా స్పందించినట్లు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ హైదరాబాద్ నుండి మాట్లాడుతూ.. కోరుట్ల లో 100 బెడ్ ల హాస్పిటల్ బిల్డింగ్ పూర్తి అయినదని,ఆ హాస్పిటల్ కు సిబ్బందిని కేటాయించాలని కోరినట్లు,అలాగే మెట్ పల్లి ప్రభుత్వ హాస్పిటల్ బిల్డింగ్ శిథిలావస్థలో ఉందని, బిల్డింగ్ నిర్మాణం కోసం నిధులు ఇవ్వాలని అసెంబ్లీలో కోరగా మంత్రి సానుకూలంగా స్పదించినట్లు తెలిపారు.ఈసందర్భంగా మంత్రి కి కోరుట్ల నియోజకవర్గ ప్రజల పక్షాన ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియచేశారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకుమండల పరిధి లోని కొలిమికుంట గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను వారు పరిశీలించి మాట్లాడారు. రైతులు అధైర్య పడొద్దని ప్రభుత్వ పరంగా వారికి తగిన సహాయాన్ని అందచేసేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో చొప్పదండి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ముద్దం తిరుపతి గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, తోడెటి డేవిడ్, మావురపు రాములు, కడారి శంకర్, గుంటి స్వరూప, చుప్ప శ్రీనివాస్, పెరుమండ్ల రవీందర్,రమణ రెడ్డి, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, దొంగరిరమేష్, మారం శ్రీనివాస్, కూకట్ల తిరుపతి, నల్లాల అఖిల్, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్,ఎండి రజాక్, విద్యాసాగర్, కల్లెపెల్లి అజయ్ బాబు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఇఫ్తార్ విందులో జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణ ఐ బి గెస్ట్ హౌజ్ ఎదురుగా గల ఈద్గా మసీదులో శనివారం జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు వసీం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా ఉండాలని కలసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్,ఆడెపు మధు,ఎలిశెట్టి భూమారెడ్డి, ఏఆర్ అక్బర్, ఎంబేరి సత్యనారాయణ, చిలువేరి విజయ్, మాజీ కౌన్సిలర్ ఖయ్యూమ్, రజోజు భూమయ్య, పసుల కృష్ణప్రసాద్, చిట్యాల లక్ష్మీ నారాయణ, వాసం అజయ్, జెట్టి లక్ష్మణ్, అమ్ముల రాహుల్, నిఖిల్, విష్ణు కాశిరెడ్డి మిట్టపెల్లి భూమేష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించిన జడ్పీ చైర్ పర్సన్

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**
జగిత్యాల మండలం రూరల్ హైదర్ పల్లి గ్రామంలో నిన్న కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న పంటను స్థానిక నాయకులు రైతులతో కలిసి పరిశీలించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ప్రభుత్వం వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి రైతన్నలకు నష్టపరిహారం అందించి రైతన్నలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని మండలాన్ని కేంద్రంగా కాకుండా గ్రామాన్ని కేంద్రంగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలోప్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ అంజన్న సీనియర్ నాయకులు గంగారెడ్డి సాగి సత్యం రావు మాజీ ఉప సర్పంచ్ గంగాధర్ నాయకులు నర్స య్య మహిపాల్ శంకర్ గంగాధర్ స్వామి రెడ్డి నరేష్ శేఖర్ బదే భీమయ్య భూమయ్య



దుబ్బ రాజం రాజన్న ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

# జ్యోతి హై స్కూల్ లో ఎల్ఈడి బల్బుల తయారీ

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ లో ఎల్.ఈ.డి బల్బులను తయారీ చేయడం నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ శ్రీ బియ్యల హరి చరణ్ రావు తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లడుతూ తెలంగాణ ఇన్నోవేటర్, వైజ్ఞానిక తపస్వి, సెన్సార్ మల్లేశం ఆధ్వర్యంలో ఎల్ ఇ డి బల్బ్ లు విద్యార్థుల చే తయారు చేయించటం జరిగింది అని అన్నారు. అదే విధంగా మన గ్రామంలో మన జిల్లాలో, మన రాష్ట్రంలో, మనదేశంలో ప్రాడక్ట్ తయారవుతే యువతకు ఉపాధి కల్పన జరుగుతుందని ఉద్దేశంతో మేకిన్ ఇండియా, వోకల్ ఫర్ లోకల్ ప్రోడక్ట్ కు ప్రాధన్యత ఇవ్వాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు విద్యార్థులకు ప్రోడక్ట్ మేకింగ్ నేర్పిస్తే నిరుద్యోగ సమస్యతో బాధపడకుండా ఉపాధి కల్పించే స్థాయిలో ఎదుగుతారని ఉద్దేశంతో ఎలక్ట్రానిక్ ప్రోడక్ట్ మేకింగ్ వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగింది అని అన్నారు . అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ది యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ మిషన్ ఈ వర్క్ షాప్ కి స్ఫూర్తినిచ్చిందన్నారు . ఈ వర్క్ షాప్ మార్చి 2124 తేదీలలో జరగనుండగా, మొదటిరోజు దాదాపు 376 మంది విద్యార్థులు స్వయంగా ఎల్ఈడి బల్బులను తయారు చేసుకొని వారికి ఇంటికి తీసుకువెళ్లడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం చిన్నారులకు విద్యార్థి దశ నుండే వారికి వివిధ రంగాల్లో మెలుకువ నేర్పించడానికి ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మోనిక రావు, ఉపాధ్యాయ బృందం, ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

# వృద్ధుల ఫిర్యాదులపై విచారణలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :**



తమను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు వివిధ గ్రామాల వృద్ధులు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు ఆర్డీవో అదేశాల మేరకు శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్ విచారణలు నిర్వహించారు.జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామానికి చెందిన గుగ్గిల్ల నర్సవ్వ,జగిత్యాల పట్టణానికి చెందిన కొప్పు భారతి , ధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన దుర్గం బాలమ్మ,సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన సిరికొండ బుచ్చవ్వ,మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన కస్తూరి రాజం, తదితర ,వివిధ గ్రామాల ఫిర్యాదు దారుల కుమారులను, కూతుర్లను,కోడళ్లను,అల్లుళ్ళను , మనుమలను,మనుమ రాళ్లను విచారిం చారు. విచారణలకు ముందుగా వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా నిరక్ష ్యం చేస్తున్న వారి కుమారులకు, కోడళ్లకు,కూతుర్లకు,అల్లుళ్ళకు 2007 సంరక్షణ చట్టం,నియమావళి 2011 , సెక్షన్ 24 పై సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేశారు.జగిత్యాల మండలం ధర్మారం గ్రామానికి చెందిన దండిగే లక్షీ ్మ అనే వృద్ధ తల్లిని,తండ్రి బాలమల్లు ను పోషించకుండా కొడుతూ,చంపుతనని బెదిరింపులకి గురిచేస్తున్న వారి పెద్ద కొడుకు పై జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో సెక్షన్ 24 ప్రకారము ఎఫ్.ఐ.ఆర్.నెంబర్.340/2024 తేదీ.2972024 ద్వారా క్రిమినల్ కేసు నమోదు అయిందని,అలాగే కోరుట్ల డివిజన్ లో ఒక కుమారునికి 6 మాసాల జైలు శిక్షతో పాటు జరిమాన అక్కడి ఆర్డీవో విధించిన విషయాన్ని వివరిస్తూ కౌన్సి లింగ్ నిర్వహించారు. విచారణకు హాజరు కాని వారిపై చట్టపర చర్యలు ఉంటాయని ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్ హెచ్చరించారు. .ఈ విచారణలో సీనియర్ సిటిజెన్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య ,వృద్ధుల సంరక్షణ విభాగం సహాయకురాలు పద్మజ ,తదితరులున్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం శ్రీమంతం నిర్వహణ

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**
జగిత్యాల మండలం రూరల్ లక్షీ ్మపూర్ ఒకటవ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం శ్రీమంతం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజశ్రీ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన ఆహారం అలాగే ఎత్తు బరువు గురించి వివరించడం జరిగింది ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు మామూలుగా తీసుకునే ఆహారం కంటే అదనంగా ఆహారం తీసుకోవాలని అందుబాటులో ఉండే పండ్లు ఆకుకూరలు ఎక్కువ తీసుకోవాలన్నారు అంతేకాకుండా కానుపు అయినా వెంటనే బిడ్డకి ముర్రుపాలు తప్పకుండా పట్టించాలన్నారు ఎండాకాలం లో పిల్లలకు నీళ్లు తప్పకుండా ఎక్కువ తాగేలా చూడాలని వీలైతే పండ్ల రసాలు కూడా పిల్లలకి తాగించాలని అన్నారు రెండు నుండి మూడు సంవత్సరాల పిల్లలకు మేధాశక్తి చురుకుదనం ఎక్కువ ఉంటుందని అలాగే పిల్లలు కూడా త్వరగా నేర్చుకోవడం జరుగుతుంది అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటల విద్య నేర్పుతూ మంచి అలవాట్లు తినేముందు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవటం అందరితో కలిసి మెలిసి ఉండటం అక్షరాలు నేర్చుకోవడం వారి పేర్లు వాళ్ళు చెబుతూ తల్లి తండ్రి పేరు ఇంట్లో ఉన్న అందరి పేర్లు చెప్పడం అన్ని



అంగన్వాడి కేంద్రంలో నేర్పించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ సునీత జలజ జయప్రద పద్మజ రాజమణి తల్లులు ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రాజశ్రీ మదర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళ రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

**బీర్పూర్ ప్రభాత వార్త:**
వ్యవసాయ శాఖ బీర్పూర్ మండలం వారి ప్రకటన మహిళా రైతులకు కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీ కరణ ఉప పథకం కింద రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయబడునని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తెలిపారు. లబ్ధిదారుల ను మార్చి 25 తేదీలోగ ఎంపిక చేసి యంత్రాలు ఉపకరణాలు అందజేయబడినని తెలిపారు.

ఈ పథకా నికి అప్లై చేసుకోవాలనుకునే మహిళా రైతుల నుండి దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందనీ సన్న చిన్నకారు రైతులకు 40!!, ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన రైతులకు 50శాతం రాయితీ లభించునని తెలిపారు.

మండల స్థాయిలో రాయితీపై అందించే యంత్ర పరికరాలు బ్యాటరీ స్ప్రేయర్స్ 3,పవర్ స్ప్రేయర్స్ 3,రోటవేటర్స్ 1,కేజీ వీల్స్ /కల్టివేటర్/ డిస్క్ హ్యారో/ ఎం బి ప్లవ్ 2 ,డివిజన్ స్థాయిలో రాయితీపై అందించే యంత్ర పరికరాలు సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ 4,బండ్ ఫార్మర్ 1,బ్రష్ కట్టర్ 1,పవర్ టిల్లర్ 1,

జిల్లా స్థాయిలో రాయితీపై అందించే యంత్ర పరికరాలు ట్రాక్టర్ 3,పవర్ వీడర్ 2,స్ట్రా బేలర్ (గడ్డి కట్టలు కట్టు యంత్రం) 2,డ్రోన్స్ 1ఆసక్తి కలిగిన మహిళా రైతులు బీర్పుర్ మండల వ్యసాయాధికారి కార్యాలయంలో అప్లై చేసుకోగలర ని వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు

# బెట్టింగ్ యాప్స్‌ను నిషేధించాలి

**భారత్ సురక్ష సమితి నాయకులు**

**జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:**
బెట్టింగ్ యప్స్ వలన ప్రతిరోజు పదుల సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయ నీ వాటిని వెంటనే అరికట్టాలని భారత్ సురక్ష సమితి నాయకులు అన్నారు. శనివారం పట్టణం లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బెట్టింగ్ యప్స్ వాళ్ల ప్రతిరోజు పదుల సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయి. ఇప్పటివరకు దేశంలో కొన్ని లక్షల్లో కేవలం బెట్టింగ్ కారణంగానే ఆత్మహత్యలు చేసుకున్నా సందర్భాలు కూడా ఉన్నాయి. ఇల్లీగల్ బెట్టింగ్ సైట్లు ప్రమోట్ చేసిన ప్రకాష్ రాజ్ లాంటి సినీ ప్రముకు లు మరియు ఇతర వ్యక్తులను చట్టపరంగా శిక్షించాలి. బెట్టింగ్స్ కారణంగా చాలామంది యువత నాశనం అయిపోతున్నారని అని అన్నారు .. ఒకానొక సమయంలో ఆత్మహత్యలు కూడా చేసుకునే సందర్భాలకు దిగజారిపోయారని ఎన్నో కాబట్టి బెట్టింగ్ యాప్స్ నువ్వు డౌన్లోడ్ చేయవద్దు.. బెట్టింగ్ ప్రకటనలకు కూడా చాలా దూరంగా ఉండండి అని యువతను కోరారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎ సి స్ రాజు, సింగం గంగాధర్,చిట్ల గంగాధర్, నరేందులా శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, బండారి మల్లికార్జున్, బొందుకూరి శ్రీనివాస్, కొత్తకొండ బాలయ్య పాల్గొన్నారు.



# వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్న పంటను పరిశీలించిన ప్రభుత్వ అధికారులు

**జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:**



జగిత్యాల మండలం రూరల్ లక్షి ్మపూర్ గ్రామంలో దాదాపు 200 ఎకరాలకు పైగా మొక్కజొన్న 150 ఎకరాలకు పైగా మామిడి పంటను రైతులు నష్టపోయారు ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరాకు రూ.20,000 నష్టపరిహారం అందించాలని రైతులు వేడుకుంటున్నారు నష్టపోయిన మొక్కజొన్న ను పంట ను జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తహసీల్దార్ శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి తిరుపతి నాయక్ వ్యవసాయ విస్తరణ అధికారి హరీష్ రైతులతో కలిసి నష్టపోయిన పంటను పరిశీలించడం జరిగింది వారి వెంట రైతులు పన్నాల తిరుపతి రెడ్డి రాజీ రెడ్డి చెరుకు జాన్ సత్తి రెడ్డి రైతులు తదితరులు ఉన్నారు

# ఇసుక రీచ్ రద్దుకై గ్రామస్తుల నిరసన

**సుమారు రెండు గంటల పాటు గ్రామ పంచాయతీ ముందు బైఠాయింపు**

మెట్ పల్లి, ప్రభాతవార్త:





మెట్ పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామ పెద్ద వాగుని ప్రభుత్వం ఇసుక రీచ్‌గా గుర్తించగా...ఇసుక రీచ్ వల్ల గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని గ్రామస్తులు సామూహికంగా కలిసి ఇసుక రీచ్ రద్దు చేయాలని శనివారం ఆత్మకూర్ గ్రామపంచాయతీ ఎదుట శాంతియుత నిరసనకు దిగి బైఠాయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామంలో గత కొన్ని ఏళ్లుగా త్రాగు, సాగు నీటి సమస్య ఉందని, వ్యవసాయానికి ఆధారమైన గ్రామ పెద్దచెరువులో వేసవికాలం రాకముందే నీటి నిల్వలు పూర్తిగా తగ్గిపోయాయని, దీంతో ప్రస్తుతం వరి పంటలకు నీరందక ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే గ్రామానికి పై భాగంలో ఉన్న రాళ్ళవాగు ప్రాజెక్టు నుండి పెద్దవాగు లోకి నీరు వదలడం లేదని, పెద్దవాగులో చెక్ డ్యామ్ వున్నా నీరు నిల్వ ఉండటం లేదని అన్నారు. గ్రామానికి వరద కాలువ నీటి ఉపయోగం లేకుండా పోయిందని తెలిపారు. సుమారు రెండు గంటల పాటు గ్రామస్తులు శాంతియుత నిరసన ప్రదర్శన చేసి వెళ్లిపోయారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సాగు, త్రాగు నీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని ఆత్మకూర్ పెద్దవాగులో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ రద్దు చేయాలని ఆర్డీవో శ్రీనివాస్ కు, తహసీల్దార్ కు వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు. కాగా ఇసుక రీచ్ రద్దు కోసం గ్రామస్తుల నిరసన కార్యక్రమం తెలుసుకున్న తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్ ఐ కిరణ్ కుమార్ సిబ్బందితో కలిసి గ్రామంలో ఇసుక రీచ్ వద్దకు వెళ్లి ఎలాంటి గొడవలు జరగకుండా చూసారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ గ్రామప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడ విద్యార్థిని విద్యార్థులకు క్రీడలపై ప్రత్యేక శిక్షణ ఇప్పించండి

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



మన రాష్ట్ర ప్రభుత్వం నుండి తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ 2025 సంవత్సరం కో ఎడ్యుకేషన్ జనరల్ నోటిఫికేషన్ తొందర్లో వెలువ బడనున్న నేపథ్యంలో ఎంఈఓ చంద్రశేఖర్ కు శనివారం వినతిపత్రం అందజేశారు పట్టణంలో మరియు మండలంలో ఇప్పుడు మూడవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు నాలుగో తరగతి లోకి 60 అమ్మాయిలను 60 అబ్బాయిలను హైదరాబాద్ హకీంపేట్ స్పోర్ట్స్‌స్కూల్, కరీంనగర్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్, లోకి సెలెక్ట్ చేస్తారు తెలంగాణలోని అన్ని జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులకు మొదట మండల స్థాయి పోటీలు రెండవ జిల్లా స్థాయి పోటీలు మూడోవ రాష్ట్రస్థాయి పోటీలలో సెలెక్ట్ అయినా విద్యార్థిని విద్యార్థులకు మాత్రమే ఈ స్పోర్ట్స్ స్కూల్లో సీట్ రావడం జరుగుతుంది స్పోర్ట్స్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎంతో చక్కటి భవిష్యత్తు ఉన్న ఇలాంటి స్కూల్లో మన కోరుట్ల నియోజకవర్గం, మెట్ పల్లి పట్టణం, మండలంలో, ఇప్పటివరకు 30 సంవత్సరాల లో నాలుగు సీట్లు మాత్రమే రావడం జరిగింది మన మెట్ పల్లి పట్టణము మండలంలో ఎంతోమంది క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థి విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ఈ స్పోర్ట్స్ స్కూల్ పై సరియైన అవగాహన లేక ఈ స్కూల్లో సీట్లు రావడం లేదు ప్రభుత్వ ప్రైవేటు పిటిల ద్వారా 9 రకాల క్రీడల్లో మన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తే తప్పకుండా మన మెట్ పల్లి లోమూడు లేదా నాలుగు సీట్లు రావడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, గురుకుల రాష్ట్ర పేరెంట్ కమిటీ మెంబర్ స్పోర్ట్స్ స్కూల్ పేరెంట్, పోలస రమేష్ స్పోర్ట్స్ స్కూల్ పేరెంట్, తారే స్వామి, ఎలుగు సదానందం, మార్గం సురేష్, కుర్మ దేవయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## న్యాయవాదులు, గుమస్తాలాకు సంక్షేమ ప్రత్యేక చట్టం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



న్యాయవాదులు మరియు గుమస్తాలా సంక్షేమ చట్టం పై శుక్రవారం శాసన సభ ఆమోదం తెలపడం పై శనివారం సీనియర్ న్యాయవాది క్నట్కు వేణుగోపాల్ శనివారం హర్షం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్షేమం పరంగా నేటి న్యాయవాదులు మరియు వారి గుమస్తాలు అనేక రకాల ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, వారిపట్ల ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి చట్టం చేయడం అభినం దనీయం అన్నారు. న్యాయవాదులపై రోజు, రోజుకి పెరుగుతున్న దాడుల్ని దృష్టిలో పెట్టుకుని అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ పై కూడా ప్రభుత్వం త్వరతగతిన బిల్లు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి సంవత్సరానికి వేల సంఖ్యలో బయటికి వస్తున్న న్యాయ విద్యార్థులకు ఉపాధి కల్పించవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం పై ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసారు.

## మార్చి 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ప్రభాతవార్త ఎలిగేడు:



పాత బకాయిలు చెల్లించాలని మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్లతో మార్చి 25న హైదరాబాదులో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్షుడు తిట్ల శ్రీనివాస్ అన్నారు శనివారం గ్రామ పారిశుద్ధ కార్మికుల హక్కుల కోసం ధర్నాలు చేస్తున్న వారిని అక్రమంగా అరెస్టులు చేయడానికి నిరసనగా ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో భాస్కరరావుకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఐదుగురాళ్ల లచ్చయ్య కార్యదర్శి కవ్వం పెల్లి దేవేందర్ పంగ భాస్కర్ రాయపాక లక్ష్మణ్ చెవుల రమేష్ గొల్ల మల్లేష్ తిట్ల ప్రేమ్ కుమార్ చంద్రయ్య సుజాత నేతరి రవీందర్ లతోపాటు కార్మికులు పాల్గొన్నారు

# అకాల వర్షం అన్నదాతకు తీవ్ర నష్టం

ప్రభాతవార్త ఎలిగేడు:

శుక్రవారం సాయంత్రం మండలంలో కురిసిన అకాల వర్షానికి మొక్కజొన్న మామిడి పంటలకు తీవ్ర నష్టం జరిగింది మండలంలోని ధూళికట్ట రాకశ్ దేవుపల్లి రాములపల్లి గ్రామాల్లో మొక్కజొన్న విరిగిపడడంతో తీవ్ర నష్టం జరిగినట్లు రైతులు వాపోయారు ఆకస్మికంగా ఈదురు గాలులతో కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను పెద్దపెల్లి ఏడీఏ కాంతారావు పరిశీలించి 209 ఎకరాల మొక్కజొన్న పంట దిబ్బతినట్లు ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు వడగళ్ల వానతో దిబ్బ తినడంతో ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారులాల పల్లెలో మామిడి పంటకు తీవ్ర నష్టంమండలంలో శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి లాల పల్లె గ్రామంలో 120 ఎకరాల మామిడి తోటలకు తీవ్ర నష్టం జరిగినట్లు రైతులు తెలిపారు ఈదురు గాలులతో వర్షం రావడంతో మామిడి పిందెలు రాలి రైతులకు తీవ్ర నష్టం జరిగినట్లు వారు వాపోయారు ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవాలని కోరారు



# మెట్‌పల్లి వార్త

## బాధిత కుటుంబానికి చేయూత

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన గోనే శంకర్ ఇల్లు గత కొన్ని రోజుల క్రితం అగ్ని ప్రమాదానికి గురై దగ్ధం కాగా మెట్ పల్లి పట్టణానికి చెందిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం బాధిత కుటుంబానికి ఆరుగురికి రెండు జతల బట్టలు, రైస్ బ్యాంక్, నిత్యవసరాలు, స్టీల్ వంట సామాగ్రి, దుప్పట్లు తదితర వస్తువులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు సురిగి శ్రీనివాస్, డబ్బా మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, నేరేళ్ల సుభాష్ గౌడ్, కాంగ్రెస్ నాయకుడు దేశెట్టి జీవన్, గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుక అశోక్ గౌడ్, బిజెపి నాయకులు గంగుల మనోజ్, చాట్ల గణేష్, మనోజ్, అమ్ములు రాహుల్, అక్కూరి శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని మూలరాంపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, జిల్లా రిసోర్స్ పర్సన్ కడకుంట్ల అభయ్ రాజ్ మూఢ నమ్మకాల నిర్మూలన గురించి ప్రతి మ్యాజిక్ వెనుక ఉన్న సైన్స్ ను అర్థం చేయించారు. బాల్యం నుండే విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి కలిగించే విధంగా శాస్త్రీయ దృక్పథం పెంపొందించే విధంగా ప్రయోగాల ద్వారా బోధనోపకరణాల ద్వారా వివరించారు. ధూమపానం వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా తయారు అవుతారని ప్రధానోపాధ్యాయులు గన్నారపు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గన్నారపు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు విద్య, దివ్య పాల్గొన్నారు.

## హిందీ పరీక్షకు 99.87 శాతం మంది విద్యార్థులు

**హాజరు జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో శనివారం జరిగిన 10వ తరగతి హిందీ పరీక్షకు 99.87!! మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. హిందీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని!! అన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ 1 పరీక్షా సెంటర్ ను, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 16 సెంటర్లను, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 5 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. హిందీ పరీక్షకు 7383 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7374 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.87 హాజరు శాతం ఉందని, పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో జిల్లా ఎస్పీ బి గితే మహేష్ శనివారం పరిశీలించారు.సిరిసిల్ల పట్టణంలోని కుసుమరాయ్య, జడ్ పి హెచ్ ఎస్ గీతనగర్ తో పాటు పలు పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి,పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు విధులలో ఉన్న పోలీస్ అధికారులకు,సిబ్బందికి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 35 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు 163 బి ఎన్ ఎస్ ఎస్ 2023 అమలులో ఉంటుందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు.పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎస్పీ గారి వెంట సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ ,సిబ్బంది ఉన్నారు.



## మహనీయుల జయంతి వేడుకల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లాలో భారత రత్న అవార్డు గ్రహీతలు జగ్జీవన్ రామ్ జయంతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల జయంతి వేడుకలు నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మహనీయుల జయంతి వేడుకలు నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జయంతి వేడుకలకు అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నుంచి వేడుకలకు సంపూర్ణ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. గ్రామ పంచాయతీ నిధుల నుంచి గ్రామాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద అలంకరణ, పూల మాల వేయడం వంటి పనులు చేయాలని కలెక్టర్ సూచించారు. వేములవాడ లో కాంస్య అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం 16 లక్షల నిధులు మంజూరు చేసి టెండర్లు పిలిచామని కలెక్టర్ తెలిపారు. అంబేద్కర్ జయంతి, జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల కార్యక్రమాల వివరాలతో కూడిన పోస్టర్లు తయారు చేయాలని కలెక్టర్ అన్నారు.అంబేద్కర్ జయంతి, జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా సాధారణ ప్రజల రవాణా కు ఎటువంటి ఇబ్బందులు కాకుండా రోడ్ బ్లాక్ జరగాలని, ప్రజలకు వాహనదారులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి ఇన్చార్జి ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజా మనోహర్ ఈడిఎస్సీ కార్పొరేషన్ స్వప్న ఏ ఎస్. డబ్ల్యు ఓ, విజయలక్ష్మీ ఝ , వివిధ ఎస్సీ ఎస్టీ కుల సంఘాల నాయకులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

. తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద ఆర్ఐఎన్ఐబీ నిధుల ద్వారా తంగళ్ళపల్లి మండలం,సారంపల్లి గ్రామంలో ఐదు లక్షల సిసి రోడ్డు నిర్మాణానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి భూమి పూజ నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ కోణాన్ని ఎన్నికల వరకే చూడాలని గ్రామాల అభివృద్ధి కోసం వివిధ పార్టీ నాయకులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు ప్రజలకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. తంగళ్ళపల్లి మండలానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఒక కోటి 75 లక్షల రూపాయల నిధులను కేటాయించారని తెలిపారు. దానిలో భాగంగా సారంపల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, వినయ్, శ్రీకాంత్, సుధాకర్,దుమల శ్రీకాంత్,సందేవేని రాజు యాదవ్,సిరిసిల్ల వంశీ, బరిగల రాజు తదితరులు పాల్గొన్నారు..

## నీటిని సంరక్షించాలని విద్యార్థులర్యాలీ

గంభీరావుపేట, ప్రభాతవార్త



:నీటిని సంరక్షించాలని కోరుతూ గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు శనివారము ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని నీటిని సంరక్షించుకుందాం, భూమిని కాపాడుదాం అంటూ నినాదాలు చేశారు. నీటిని సంరక్షించాలనే ప్లకార్డుల ప్రదర్శించారు. పాఠశాల నుండి మొదలైన విద్యార్థుల ర్యాలీ దమ్మన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు కొనసాగింది. నీరే మనిషికి జీవనాధారం అంటూ విద్యార్థులు ర్యాలీ ద్వారా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత, ఉపాధ్యాయులు బాబూజాన్, చంద్రశేఖర్, రేణుక, అబ్దుల్ రఫూఫ్, సుహాసిని, వెంకటేష్, శివరాణి, మంజుల, నరేష్ , మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## పరీక్షా కేంద్రాలను సందర్శించిన డీఈవో

గంభీరావుపేట, ప్రభాతవార్త



:గంభీరావుపేట మండలంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు శనివారము సందర్శించారు. మండల కేంద్రంలోని బాలుర, బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలతో పాటు, మండల పరిధిలోని లింగన్నపేట గ్రామంలోని పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం పరిశీలించి, మధ్యాహ్న భోజన కార్మికులకు తగు సూచనలు సలహాలు చేశారు. జిల్లా విద్యాధికారి వెంట మండల విద్యాధికారి ఎస్ గంగారం, విద్యాధికారి సిసి మధు, మండల ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ దస్తగిరి లు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## అన్నదాతలు ఆదర్యాపడొద్దుప్రభుత్వం అండగా ఉంటుంది

,వీర్నపల్లి ప్రభాత వార్త



మండలంలోని గ్రామాలలో శుక్రవారం,శనివారం రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు మండలంలో వరి పంట వాడగాళ్ల వానకు కోత దశలో ఉన్న వరి ధాన్యం రాలిపోయింది వరిపంట నేల వాలిపోయింది పంట పొలాలను పరిశీలించిన ఏ ఎం సి చైర్మన్ రాములు నాయక్ ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులను అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూత శ్రీనివాస్,ఏ ఎం సి డైరెక్టర్ లు సంతోష్ నాయక్, లక్ష్మి నర్సయ్య,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ప్రకాష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ వీర్నపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రమోళి, దేవేందర్,సంతోష్, రాజు,సజన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు .

## అకాల వర్షం అన్నదాతకు అపర నష్టం

వీర్నపల్లి ప్రభాత వార్త



మండలంలోని శాంతినగర్ గ్రామంలో శుక్రవారం, శనివారం రెండు రోజులు కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన పంటలను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ లక్ష్మి నాయక్, బానోత్ తిరుపతి,మండల వ్యవసాయ అధికారిని జయతో కలిసి వాడగాళ్ల వానకు నష్ట పోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు ప్రభుత్వాం మండలంలో నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలని ప్రతి రైతును ప్రభుత్వాం అన్ని విధాలా ఆదుకోవాలని అన్నారు

## హింఖాన్ పేటలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

ఇల్లంతకుంట, ప్రభాత వార్త

మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో శనివారం సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు దాదాపు 5 లక్షల రూపాయల సిసి రోడ్ పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని నారాయణ,గడ్డమీది నారాయణ,కూస రవి,బత్తిని మల్లయ్య, ఏనుగుల పర్శరాములు,కముటం లస్మయ్య, చెర్ల మల్లయ్య, పూదరి మల్లయ్య, అంజయ్య, బత్తిని భూమయ్య, గడ్డమీది వీరేశం, బత్తిని స్వామి, మంతెన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షాలకు ఆందోళన చెందుతున్నరైతన్న

ఇల్లంతకుంట, ప్రభాత వార్త

మండలములోని ఆయా గ్రామాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు మండల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం కష్టపడి వేసిన వరి పంటలు పొట్ట దశలో ,మరి కొన్ని గ్రామాల్లో కోత దశకు చేరుకున్నాయి. మండలములోని రామోజీపేట గ్రామములో శనివారం సాయంత్రం స్వల్పంగా కురిసిన వడగండ్ల వానకు పంట నష్టపోయే అవకాశం ఉందని రైతులు వాపోయారు. అదే విదంగా పెద్దలింగాపూర్, సిరికొండ, వెళ్జి పూర్,రహీంఖాన్ పేట,వల్లంపట్ల గ్రామాల్లో అకాల వర్షం కురియడముతో రైతులు ఆందోళనలో ఉన్నారు. మరి కొద్ది రోజుల్లో వరి పంటలు కోతకు వచ్చే అవకాశం ఉన్నందున మండల రైతులు ప్రకృతి ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళనలో ఉన్నారు.

## ఓసీలోని పేదలకు రాజీవ్ యువ వికాసం పథకం వర్తింపజేయాలి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఓసీలలోని పేదలను విస్మరించి కేవలం ఎస్సీ, ఎస్టి, బీసీ లకు మాత్రమే రాజీవ్ యువ వికాసం కింద ఆర్థిక సహాయం అందజేయడం చాలా బాధాకరమని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఈడబ్ల్యూయస్ ఇచ్చి ఒసిల్లోని



పేదలకు బాసటగా నిలుస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఒసిలోని పేదలను విస్మరించడం చాలా దారుణమని కరీంనగర్ ఓసీ ఐక్య కార్యాచరణ కమిటీ పేర్కొంది..శనివారం కరీంనగర్ లో ఓసీ ఐక్య కార్యాచరణ కమిటీ బాద్యులు ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు...ఓసి కులంలో కూడా రెక్కాడితే కానీ డొక్క నిండని ప్రజలు 80 శాతం ఉన్నారన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం లో ఋణం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపా రు.మేము ఎవరికీ ఇవ్వడానికి వ్యతిరేకం కాదని కానీ మాలో కూడా పేదలు ఉన్నారు వారిని ఆదుకోవాలని మా యొక్క విన్నపం అని అన్నారు. రేవంత్ ప్రభుత్వం కులాల మధ్య వివక్ష చూపడం వద్దని ఆర్థిక స్థితి గతులను బట్టి సంక్షేమ పథకాలు అమలు చేయాలనీ డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేనిపక్షంలో ఓసిలోని పేదల పక్షాన పోరాటం చేస్తామన్నారు..

## కాంగ్రెస్ హామీలు నెరవేర్చే వరకు బిఆర్ఎస్వి ఉద్యమం..

### బిఆర్ఎస్వి నియోజకవర్గ కన్వీనర్ గుర్రం కిరణ్ గౌడ్..

మానకొండూర్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుంతవరకు బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అక్రమ అరెస్టులకు భయపడేది లేదని బిఆర్ ఎస్వి నియోజకవర్గ కన్వీనర్ గుర్రం కిరణ్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని బిఆర్ఎస్వి నేతలను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి



పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా గుర్రం కిరణ్ మాట్లా డుతూ.. బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లి శ్రీనివాస్ పిలుపుమేరకు అసెం బ్లీకి ముట్టడికి వెళుతున్న బిఆర్ఎస్వి నేతలను ప్రభుత్వం పోలీసులచే ముందస్తు అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. బిఆర్ఎస్వి నేతలను అరెస్టులతో ఉద్యమాన్ని ప్రభుత్వం ఆపలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ అయినవారు మండల టిఆర్ఎస్ వై అధ్యక్షుడు అడప శ్రీనివాస్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు రాయికంటి కిరణ్, మండల ఇన్చార్జ్ దండబోయిన శేఖర్ ఉన్నారు.

## సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించండి

### -- భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కట్కూరి అశోక్ రెడ్డి

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ గ్రామ నడిబొడ్డున కంచుకోటల ఉన్నటువంటి 650 ఏళ్ల నాటి దొర వారి గడి ప్రభుత్వ ఆస్తిని కొందరు అధికార పార్టీ నాయకులు తమ ప్రభుత్వం అధికారంలో ఉండడాన్ని ఆసరాగా చేసుకుని దొరవారి గడిని కూల్చివేసి రియల్ ఎస్టేట్ వెంచర్ గా పనులు చేయడాన్ని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కట్కూరి అశోక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. దీనిపై స్థానిక అధికారులు, ఎమ్మార్వో, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఈ యొక్క సాంస్కృతిక కట్టడాన్ని సంరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ పురాతన కట్టడాన్ని పురావస్తు శాఖ స్వాధీనం చేసుకొని భావితరాలకు అందించడానికి తగు చర్యలు చేపట్టాలి



## టెన్త్ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

కరీంనగర్,ప్రభాతవార్త:

పదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కరీంనగర్ ముఖరంపురలోని ప్రభుత్వ పురాతన పాఠశాల, వాణినికేతన్ పాఠశాల, మంకమ్మతోటలోని ధన్గర్ వాడి ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు.ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, కాలిక్యూలేటర్లు అనుమతించొద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన అనంతరమే అనుమతించాలని తెలిపారు.పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.



## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని వికసిత భారత్ యూత్ పార్లమెంట్ స్టేట్ లెవెల్ కి ఎంపిక

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కరీంనగర్ అల్ఫోర్స్ మహిళ డిగ్రీ,పీజీ కళాశాలకు చెందిన బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థిని కనక్ ముందడ వికసిత భారత్ యూత్ పార్లమెంట్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్స్ కొరకు ఎన్నిక అయ్యారని కళాశాల కరస్పాండెంట్ వీ.రవీందర్ రెడ్డి గారు తెలిపారు.. ఎస్ ఆర్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో గత రెండు రోజులుగా, వికసిత భారత్ యూత్ పార్లమెంటు సెలక్షన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో 350 మంది అభ్యర్థన చేసుకున్నారని,అందులో 150 మంది విద్యార్థులను ఎంపిక చేయగా గత రెండు రోజులుగా నిర్వహించిన పరీక్షలలో కేవలం పది మంది విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేశారు. వారిలో కుమారి కనక్ ముందడ ఎంపిక అవడం తమ కళాశాలకు గర్వకారణమని ఆ విద్యార్థినికి పుష్పగుచ్చంతో అందించి, శుభాభినందనలు



త ె లి య ే ు జేశారు. హైదరాబాదులో మార్చి 26న జరగబోయే రాష్ట్రస్థాయి యూత్ పార్లమెంటుకు వెళుతున్న సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందము హర్షాతిరేకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్స్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, అధ్యాపక బృందము, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ లో భగవతి విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్, వారి ఆధ్వర్యంలో గత నెలలో 9వ తేదీన నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో కరీంనగర్ భగవతి పాఠశాలలో అరవ తరగతి చదువుతున్న పి. హరిణి అద్భుత ప్రతిభను కనబరచి తెలంగాణ జోనల్ స్థాయిలో 8వ ర్యాంక్ సాధించినట్లు పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు తెలిపారు. దేశవ్యాప్తంగా నిర్వహించేటువంటి ఈ పోటీలలో పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు గత నెల (ఫిబ్రవరి) 9వ తేదీన కరీంనగలో రెండవ స్థాయి పోటీలను నిర్వహించారు.శనివారం ప్రకటించిన ఆ పరీక్ష ఫలితాలలో తమ విద్యార్థి తెలంగాణ స్థాయి 8వ ర్యాంకును, 500 రూపాయల విలువగల బహుమతిని ప్రకటించారని రమణరావు తెలిపారు. ఈ సందర్భంగా



పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు, పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి ఒలంపియాడ్ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణిస్తున్నారని సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.

## పశుసంపద..గ్రామీణ అభివృద్ధికి మూల స్తంభాలు..

### అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్. లింగారెడ్డి.

మానకొండూర్, ప్రభాతవార్త:

పశు సంపద గ్రామీణ అభివృద్ధికి మూల స్తంభాలని కరీంనగర్ ప్రాంతీయ పశుసంవర్ధక శిక్షణ కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్.ఎన్ లింగారెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ ప్రాంతీయ పశు వైద్య శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో రాష్ట్రంలో నూతనంగా నియమితులైన పశువైద్యాధికారుల శిక్షణ కేంద్రంలో భాగంగా మండల పరిధిలోని నిజాయితీ గూడెం, గట్టుదుద్దనపల్లి గ్రామాలలో పాడి పశువుల ఉచిత ప్రత్యేక పునరుత్పత్తి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్.ఎన్ లింగారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విశ్రాంత సంయుక్త సంచాలకులు డాక్టర్ విజయ కుమార శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో పునర ఉత్పత్తికి సమస్యలు ఉన్న పాడి పశువులకు, శాస్త్రి కిస్తలు అవసరమైన పశువులకు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ఎదుకురాని పశువులకు, చూడి కట్టని పశువులకు చూడు నిలవని పశువులకు, తిరగ కట్టే పశువులకు ఖరీదైన పూర్తిస్థాయి మందులను ఉచితంగా అందజేయడమే కాకుండా రాబోయే కొన్ని రోజుల వరకు అవసరమయ్య మందులను కూడా రైతులకు అందజేసినట్లు తెలిపారు. ఒక ఆవుకు,రెండు ఎద్దులకు ఉచితంగా శాస్త్ర చికిత్సలు అందించామని తెలిపారు. గ్రామీణ ఆర్థిక అభివృద్ధికి వికాసానికి పశు సంపద మూల స్తంభాలు వాటిని సంరక్షి ంచుకోవడం అందరి సమిష్టి కర్తవ్యం అని ఉద్ఘాటించారు. కాలానుగుణ వ్యాధులనుండి పశువులను కాపాడుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణ అభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్.సత్య ప్రసాద రెడ్డి, శిక్షణ కేంద్రం అధ్యాపకులు డాక్టర్ ఎం కోటేశ్వరరావు. డాక్టర్ సాయి చైతన్య, డాక్టర్ దివ్య, మానకొండూరు పశువైద్యాధికారులు డాక్టర్ సుస్మిత, డాక్టర్. అరవింద రెడ్డి, డాక్టర్ హస్నన్, గ్రామ మాజీ సర్పంచ్ మురళీధర్, పశు వైద్య సహాయక సిబ్బంది విజయలక్ష్మి ృ, సంధ్య, బలరాం, కనకయ్య, వెంకటయ్య, రాజయ్య, రైతులు పాల్గొన్నారు.



## ఈ నెల 24న విద్యుత్ సరఫరా లో అంతరాయం

### ఇందుర్తి ఏ ఈ వరి అశోక్

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండల విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా నవాబుపేట ఉపకేంద్రంలోని ట్రాన్స్‌ఫార్మర్ల పై అధిక భారం పడుతుండడం వలన ఈ నెల 24వ తేదీ సోమవారం రోజున ఉపకేంద్రం లోని అట్టి ట్రాన్స్‌ఫార్మర్ ను మార్చడం జరుగుతుంది అని ఇందుర్తి ఏ ఈ వరి అశోక్ శనివారం రోజున విలేకరుల తో తెలిపారు.( మారామ్మత్తు లో భాగంగా 5 ఎం వి ఏ ట్రాన్స్‌ఫార్మర్ స్థానం లో 8 ఎం వి ఏ ట్రాన్స్‌ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుంది ) వీరు మాట్లాడుతూ ట్రాన్స్ ఫార్మార్లు మార్చుతున్న కారణం గా 24వ తేదీ సోమవారం రోజున ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల వరకు నవాబుపేట, సుందరగిరి, ఉల్లంపల్లి, బంజరుపల్లి తో బాటు కొండాపూర్ గ్రామాల పరిధి లో విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని అన్నారు. కావున పై గ్రామాల విద్యుత్ వినియోగదారులు, రైతులు, వ్యాపారస్తులు ఇట్టి మరామ్మత్తుల పనులకు సహకరించగలరని ఇందుర్తి ట్రాన్స్ కో ఎక్స్ చేంజ్ ఏ ఈ వరి అశోక్ కోరుతున్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం సేవలు వినియోగించుకోండి

**ప్రైవేట్ ఆసుపత్రులపై సర్కార్ నియంత్రణ కొరవడింది**

**రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలి**

**ఆయుష్మాన్ భారత్ ను తెలంగాణలో పక్కాగా అమలు చేయాలి**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

*కరీంనగర్,ప్రభాతవార్త:*

వైద్యం అత్యంత ఖరీదైన ఈరోజుల్లో "ఉచిత మెగా వైద్య శిబిరం" ప్రారంభించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు మొదలు సర్జరీల దాకా అన్నీ ఉచితంగా సేవలందిస్తున్న మెడిసిటీ ఆసుపత్రి యాజమాన్యం సేవలు అద్భుతమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. శనివారం కరీంనగర్ రూరల్ మండలంలోని చామన్ పల్లిలో మెడిసిటీ ఆసుపత్రి యాజమాన్యం 3 రోజులపాటు నిర్వహించే "ఉచిత మెగా వైద్య శిబిరం"ను బండి సంజయ్ ప్రారంభించారు. నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో రోగులకు అందిస్తున్న సేవలను, మందుల సరఫరా కౌంటర్లను పరిశీలించారు. అనంతరం మెడిసిటి హాస్పిటల్ సిఇఒ ఇనిష్ మర్చంట్, జిల్లా అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, నగర మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ ప్రసంగించారు. చెవి, ముక్కు, గొంతు, చర్మవ్యాధులుసహా అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతోపాటు జనరల్ సర్జరీలకు సంబంధించిన టెస్టులన్నీ కూడా ఇక్కడ ఉచితంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎందుకంటే డబ్బున్న వాళ్లు ఎట్లాగూ పెద్ద పెద్ద ఆసుపత్రులకు పోయి ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకుంటున్నారు. కానీ పేదలు అట్లా కాదు. వాళ్లకు అవగాహన తక్కువ. ఒకవేళ రోగమొచ్చినా టెస్ట్ చేయించుకోవడానికి డబ్బుల్లేక ఇబ్బంది పడుతుంటారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ వంటి పథకాన్ని అమలు చేస్తోందన్నారు. 5 లక్షల రూపాయల వరకు ఉచితంగా చికిత్స చేయించుకునే అవకాశముందన్నారు. దేశంలోని 10 కోట్ల కుటుంబాలు,అంటే దాదాపు 40 నుండి 50 కోట్ల మంది 'ఆయుష్మాన్ భారత్' కార్డు ద్వారా లబ్ది పొందుతున్నారని తెలిపారు.ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం ఏదైనా ఉందంటే అది 'ఆయుష్మాన్ భారత్' మాత్రమేనన్నారు.అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ స్కీం ద్వారా సేవలందిస్తోందన్నారు. అయితే ప్రైవేట్ ఆసుపత్రులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంవల్ల 'ఆరోగ్యశ్రీ' ద్వారా సేవలందించేందుకు చాలా ఆసుపత్రులు నిరాకరిస్తున్నాయన్నారు.ప్రభుత్వం తక్షణమే ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించి పేదల ప్రాణాలను కాపాడాలని కోరారు.




# రైతులు అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది

**అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి భరోసా**

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో వివిధ జిల్లాలలో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులు అధైర్య పడోద్దని,ప్రభుత్వం ఆదుకుని అండగా ఉంటుందని కాంగ్రెస్ నాయకుడు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. శనివారం కొత్తపల్లి మండల కేంద్రంలో అకాల వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అన్నారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలంగాణలో అకాల వర్షం ముంచెత్తి మొక్కజొన్న,మామిడి పంటతో పాటు కూరగాయల పంటలకు సైతం తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు.చాలాచోట్ల వ్యవసాయ మార్కెట్లలో ఆరబోసిన ధాన్యము కొట్టుకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.. అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని,పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సకాలంలో పరిహారం అందే విధంగా కృషి చేస్తానని వెల్లడించారు..కొత్తపల్లి మండలంలో 200ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయబడిందని కొన్నిచోట్ల పంటను రైతులు హార్వెస్టింగ్ చేశారని నిన్న కురిసిన అకాల వర్షానికి సుమారు 50 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని స్పష్టం చేశారు.. మొన్నటి వరకు నీటి ఎద్దడితో వరి పంటకు నష్టం వాటిల్లిందని మరో 10 రోజుల్లో చేతికి వచ్చే మొక్కజొన్న పంట ప్రకృతి కన్నెర్ర చేయడంతో గాలివాన బీభత్సానికి మొక్కజొన్న సైతం నేలవాలి పోయిందన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో నష్టపోయిన పంటలను, అధికారులతో సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదిక అందించి నష్టపరిహారం ఇప్పించేందుకు కలెక్టర్,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు.. గత ప్రభుత్వాలు అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను పట్టించుకోలేదన్నారు. కేవలం పర్యటనలకే పరిమితమై హామీలు ఇచ్చి ముఖం చాటేసారని ఎద్దేవ చేశారు. రాబోయే రోజుల్లో రైతులు పండించిన పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.. అకాల వర్షాలతో కౌలు రైతు విలవిలలాడుతున్నాడని ఎకరాకు రూ. 25000 కౌలు చెల్లించడంతోపాటు,40,000 వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయారని ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ రెడ్డి , కొత్తపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుబ్బాసి కుమార్,మాజీ ఉప సర్పంచ్ ఎర్రం కనక రెడ్డి ,కొత్తపల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జేరిపోతుల వాసు, చిట్కూరి బీరయ్య, బేతి సుధాకర్ రెడ్డి, వెన్నం రజిత రెడ్డి, సంధి తిరుపతిరెడ్డి, కాశెట్టి శ్రీనివాస్,జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వెన్నం రజిత రెడ్డి,మాడుగుల మమత, శ్రీమతి రెడ్డి,చెప్యాలరాజిరెడ్డి, సిరి శెట్టి రాజేష్,తదితరులు పాల్గొన్నారు..



# ప్రతి నీటి చుక్కనూ ఒడిసిపట్టాలినీటి వృథాను అరికట్టాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

ప్రతి వర్షం నీటి చుక్కను ఒడిసి పట్టాలని, నీటి వృధాను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.తిమ్మాపూర్ మండలంలోని ఎల్ ఎం డి కాలనీలో గల మిషన్ భగీరథ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం "ప్రపంచ నీటి దినోత్సవం" నిర్వహించారు.మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో, యూనిసెఫ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ మనుగడకు నీటి లభ్యత కోసం వెతకాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని అన్నారు. వర్షాధార నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైనా ఉందని అన్నారు. మురుగునీరు వెళ్లేందుకు ఇంటిలో పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుంటున్నట్టుగానే ప్రతి ఇంట్లో వర్షాధార నీటిని నిల్వ చేసే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా మరిన్ని చెక్ డ్యాములు, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన, విలువైన తాగునీరుని సరఫరా చేస్తున్నామని, ఈ నీటిని వృధా చేయరాదని సూచించారు. మిషన్ భగీరథ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో ప్రజల ముందే నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా అసిస్టెంట్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ తాగు నీటి సరఫరా సజావుగా సాగేలా చూడాలని అన్నారు. మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఎక్కడైనా లోపాలు ఉంటే గుర్తించి సరిచేయాలని అన్నారు. నీటి వృధాను అరికట్టేందుకు గ్రామ కార్యదర్శులు ప్రతి ఇంటిలోని నల్లాకు ఆన్ ఆఫ్ ఉండేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, సరఫరా చేసే పైపుల నుండి నీరు వృధా కాకుండా చూడాలని, ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. వేసవి దృశ్య చివరి ఇంటి వరకు తాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా నీటిని వృధా చేయరాదని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్.ఇ కే.రాములు. ఇ.ఇలు అంజన్ రావు, రామ్ కుమార్, ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులు పాల్గొన్నారు.




# కరీంనగర్ వార్త

# ప్రజా సేవ అదృష్టంగా భావించాలి

*కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:*

ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి ప్రజలకు సేవలందించడం అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు కరీంనగర్ అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్ శిక్షణ ఇక్కడ పూర్తిచేసుకొని హైదరాబాద్ వెళ్తున్నందున జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆలిండియా స్థాయిలో ర్యాంకు సాధించిన ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ విభిన్న సంస్కృతి, సంప్రదాయాలు, భాషలు కలిగిన జిల్లాకు రావడం, ఇక్కడ శిక్షణ పొందడం



భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఎక్కడ, ఏ స్థాయిలో ఉన్నా కరీంనగర్ జిల్లాను మరవద్దని కలెక్టర్ కోరారు. దిశ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలల నిరంతరం పర్యవేక్షి స్తూ వాటి అభివృద్ధికి సహకరించారని తెలిపారు. ఎంచుకున్న లక్ష్యాన్ని పూర్తి చేసేదాకా వదలని అధికారిగా అజయ్ యాదవ్ నిలుస్తారని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ విధి నిర్వహణలో భాగంగా టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించారని అన్నారు. సాఫ్ట్ స్కిల్స్, టెక్నాలజీ పై అపారమైన అనుభవం ఉందని తెలిపారు. జిల్లా అధికారులతో మమేకమై క్షేత్రస్థాయిలో అనేక సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ ఒక సీనియర్ కలెక్టర్ నేతృత్వంలో పని చేయడం వల్ల పరిపాలనాపరమైన అనేక విషయాల పట్ల అవగాహన వచ్చిందని తెలిపారు. శిక్షణ కాలంలో కలెక్టర్ తనకు ఎన్నో విషయాల్లో సలహాలు, సూచనలు ఇచ్చి ప్రోత్సహించారని అన్నారు. విలువైన సమాచారం, అవగాహన కల్పించిన జిల్లా అధికారుల సహకారం ఎప్పటికీ మరువలేనని తెలిపారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ ను జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సహా పలువురు అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పెయి, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భవనం పైకెక్కి యువకుని హంగామా

**అప్రమత్తమైన పోలీస్,ఫైర్ సిబ్బంది**

**అదుపులోకి తీసుకొని ఆసుపత్రికి తరలింపు**

*కరీంనగర్ క్రైమ్, ప్రభాత వార్త:*

రిహాబిలిటేషన్ సెంటర్లో వున్న యువకుడు తప్పించుకోవడమే కాక భవనం పైకెక్కి దుకుతానంటూ చేసిన హంగామా జిల్లా కేంద్రం లో అలజడి సృష్టించింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని జ్యోతి నగర్ కెమిస్ట్రీ భవన్ ఎదుట శనివారం యువకుడు మత్తులో రెండంతస్తుల భవనం పై నుంచి దూకెస్తానంటూ హంగామా సృష్టించాడు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని... వలలు, రోప్, నిచ్చెనల సహాయంతో యువకుడిని కిందకు దింపే ప్రయత్నం చేశారు. అయితే సదరు యువకుడు పోలీసులను తప్పించుకొని ఒక భవనం పై నుంచి మరో భవనం పైకి దూకాడు. పోలీసులకు చిక్కకుండా పారిపోయే ప్రయత్నం చేశాడు. ఫైర్ సిబ్బంది, పోలీసులు... యువకుడిని మాటల్లో పెట్టి తాళ్లతో బంధించారు. అనంతరం పోలీసులు,ఫైర్ సిబ్బంది సహాయంతో సదరు యువకుడిని కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# ఎల్ఆర్ఎస్ చెల్లింపులు వేగవంతం చేయండి.. కమీషనర్ మహ్మద్ అయాజ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ అనేక వ్యాపారాలతో ముడిపడి ఉన్నందున మున్సిపాలిటీ పరిదిలోని 30వార్డులలో వార్డు ఆఫీసర్లు ఎల్ఆర్ఎస్ వసూళ్లను రాష్ట్ర మున్సిపల్ శాఖ నిబంధనలకు లోబడి మరింత వేగవంతం చేయాలని జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ అధికారులను అదేశించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా మున్సిపల్ అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేసారు. వార్డు ఆఫీసర్లకు, సూపర్ వైజర్లకు, ఇతర సిబ్బందికి కట్టుదిట్టమైన అధేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా కమీషనర్ మహ్మద్ అయాజ్ మాట్లాడుతూ వార్డుల వారిగా ఎల్ఆర్ఎస్ చెల్లించని వారి వివరాలు అందించామని, ఇప్పటికే పలువురు లబ్ధిదారులకు సమాచారం అందించినట్లు కమీషనర్ పేర్కొన్నారు. బల్క్ మేసేజ్‌ల ద్వారా లబ్ధిదారులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెల చివరికల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పన్నులు కట్టేవారికి సువర్ణవకాశం అందించిందని, ఎల్ఆర్ఎస్ చెల్లంచని వారు ఇప్పుడు 25శాతం మినహాయింపుతో చెల్లించవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని త్వరిత్వగతిన సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ ఆయాజ్ విజ్ఞప్తి చేసారు. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారికి ప్రోసిడింగ్స్ ఇవ్వడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వం ఇచ్చిన ఈ వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ మహ్మద్ అయాజ్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఎఈ నరేష్, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రదీప్, దీపికా, జెఎవో రాజశేఖర్, ఆర్ఐ భాస్కర్, వాణి, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, ఫిట్టర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# తిరుమల లో పనిచేస్తున్న మర్రిపల్లి గూడెం మహిళా భక్తులు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన 12 మంది మహిళా భక్తుల బృందం తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయంలో ప్రతిరోజు సేవ చేయడానికి ఎంపికయ్యారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా ఆలయంలో సేవ చేయడానికి భక్తులను



ఎన్నుకుంటుంది. ఇందులో భాగంగా మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన 12 మంది మహిళలను ఆలయంలో సేవ చేయడానికి ఎంపిక చేశారు. మహిళా భక్తులు గత వారం నుండి ఆలయంలో పనిచేస్తున్నారు. ఇలా 10 రోజులు అలా చేస్తూనే ఉంటారు. ఆలయంలో సేవ చేయడానికి ఎంపికైనందుకు మహిళా భక్తులను గ్రామస్తులు అభినందిస్తున్నారు. మహిళా భక్తులు ఆలయాన్ని సందర్శించే యాత్రికులకు శుభ్రపరచడం, వంట చేయడం, ఆహారాన్ని అందించడం వంటి వివిధ పనులను చేస్తున్నారు. వారు ఆలయంలోని రోజువారీ ఆచారాలు, వేడుకలలో కూడా పాల్గొంటున్నారు. శ్రీవారి సేవలో పాల్గొన్న వారిలో ముక్కెర భారతి, దువ్వ పుష్ప, చిందం రజిని, గడ్డం కావ్య, భోగి విజయలక్ష్మి, యార మాధవి, ఇంగె మానస, చందబోయిన అనూష, పోరండ్ల స్వాతి, సల్వాల రామ, పాక సారమ్మ, ఉమాదేవి పాల్గొన్నారు.

# మెప్మా ఉద్యోగులను అభినందించిన కమిషనర్ మహమ్మద్ ఆయాజ్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

మహిళా సంఘంలోని సభ్యులకు ఋణాలు మంజూరు చేయించి, రుణాల చెల్లింపుల్లో ముందున్న జమ్మికుంట మెప్మా ఉద్యోగులను శనివారం కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆయాజ్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటి అభివృద్ధిలో ముందు వరుసలో నిలిచేందుకు స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసిందని అన్నారు. మహిళలు ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించడానికి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని అన్నారు. పట్టణంలో తడి, పొడి చెత్త సేకరణలో ఇంటి ముందుకువచ్చే వాహనాలకు చెత్తను వేరు చేసి అందంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి టిఎంసి మానస, సిఎల్ ఆర్పిలు మంజుల, జ్యోతి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి, కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీతలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి

### -- మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని " వీ " కన్వెన్షన్ లో ఆదివారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని జమ్మికుంట మాజీ



మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆదేశానుసారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరవుతున్న ముఖ్య కార్యకర్తల సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పొనగంటి సంపత్, బిఆర్ఎస్ నాయకులు బొద్దుల రవీందర్, పాతకాల రమేష్, బచ్చు శివ శంకర్, పొనగంటి మల్లయ్య, దయ్యాల శ్రీనివాస్, వార్డ్ అధ్యక్షులు, నాయకులు మద్ది సంపత్, భోగం వెంకటేష్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల, ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా..?

### -- బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి విద్యార్థుల, ప్రజల సమస్యల కోసం ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా...? అని బిఆర్ఎస్వి జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 - 26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్య రంగానికి తగిన బడ్జెట్ కేటాయించకపోవడంలో నిర్లక్ష్యం వ్యవహరించి విద్యా వ్యవస్థకు అన్యాయం జరిగిందని శనివారం విద్యా సంఘాల నాయకులతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉన్నందున శనివారం ఉదయం పోలీసులు వచ్చి తన స్వగృహం ఆబాది జమ్మికుంటలో అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.




# హుజూరాబాద వార్త



# కాంగ్రెస్ కు వ్యవసాయం రంగం పై చిత్తశుద్ధి లేదు

### -- సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి 8 శాతమే నిధులు కేటాయించిందని, దీంతో వ్యవసాయం పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణ శివారులో నిర్మించిన 500 రెండు పడక గదుల ఇళ్ళను లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని అన్నారు. సంవత్సరాలు గడుస్తున్న ఎవరికి ఇండ్లను కేటాయించకపోవడం మూలంగా అసాంఘిక



కార్యకలాపాలకు అడ్డగా తయారయ్యాయన్నారు. 15 రోజుల్లో అర్హులైన పేదలకు రెండు పడక గదుల ఇళ్లను కేటాయించాలని, లేనియెడల అర్హులైన లబ్ధిదారులతో ఇండ్లను స్వాధీనం చేసుకొని పేదలు నివాసం ఉంటారని పేర్కొన్నారు. హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. నీటి ఎద్దడి నివారణకు అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎక్కడికి అక్కడ చలివేంద్రాలు, అంబలి కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్ మూడు లక్షల 5000 కోట్లు కేటాయించినప్పటికి ప్రాధాన్యత రంగాలను పూర్తిగా విస్మరించారని, విద్యా, వైద్యానికి తగినంత నిధులు కేటాయించలేదని అన్నారు. రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు రూ. 12000, కౌలు రైతులకు రూ. 15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావలసిన నిధులు ఇవ్వకుండా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటుందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల శంకర్, కమిటి సభ్యులు కొంకట చంద్రయ్య, నాయకులు చేరాలు, దాట్ల రత్నాకర్, మాట్ల చిరంజీవి, మోరే మహేష్, కొడిమ్యాల వెంకటేష్, పోడిశెట్టి ప్రభు, శంకర్, అన్నపు రమేష్, గోనే ప్రశాంత్, మద్ద బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష, కార్యదర్శులు కాయిత రాములు, కామణి రవీందర్ లను శనివారం వివిధ సంఘాల నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, టాప్రా జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ఉపాధ్యక్షులు బొంగోని వెంకటయ్య, సయ్యద్ మునీరుద్దీన్, రావికంటి రామకృష్ణ, శనిగరం నరేందర్, చీకట్ల సమ్మయ్య, మండల వీరస్వామి, గుడిపాటి జయపాల్ రెడ్డి, ఖాలీద్ హుస్సేన్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, ఆలేటి రవీందర్, సందేల వెంకన్న, తాటిపాముల కనకయ్య, రామ్ రాజేశ్వర్, గిరవేన శ్రీకాంత్, పోగు సమ్మయ్య, సబ్బని వెంకటస్వామి, పోతరాజు సంపత్ కుమార్ పాల్గొన్నారు.



# బాధితులకు న్యా యం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలి

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యా యం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝ అన్నారు. రామగుండం కమిషనరేట్ కార్యాల యంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, ౹లెజనింగ్ అధికారులతో సిపి సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిపి మాట్లా డుతూ... నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వంతో మెదలాలని, దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని అన్నారు.!! నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండిరగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్‌ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. మేజిస్ట్రేట్, బాధితులు కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్ మంచిగా క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తారని నిందితులకు శిక్ష పడడంలో చాలా కృషి చేశాడు అని చెప్పాలని, ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలని అన్నారు.!!!! కోర్ట్ డ్యూటీ విధుల్లో క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేస్తూ హత్య, హత్య యత్నం, చీటింగ్ కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా కృషి చేసిన, లోక్ అదాలత్ కేసులలో ప్రతిభ చూపిన కోర్టు డ్యూటీ ఆఫీసర్స్‌కి సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు డిసిపి (అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఎసిపి మల్లా రెడ్డి, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సిసిఆర్‌బిసి ఇన్‌స్పెక్టర్ సతీష్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి హరీష్‌తో పాటు పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# రామగుండంలో టూరిజంను అభివృద్ధి చేయాలి

**అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నియోజక వర్గంలో టూరిజంను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అసెంబ్లీలో ప్రస్తావించారు. రామ గుండం నియోజకవర్గంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నిరంతరం 5 టిఎంసిల నీరు నిల్వ ఉంటుందని అన్నారు. ఇదే ప్రాంతంలో రిసార్ట్స్ ఏర్పాటు చేసి టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని, తద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అంతేకాకుండా రాముని గుండాల గుట్ట, త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయం, గోదావరి నది పరివాహక ప్రాంతం ఆధ్యాత్మికతకు సూచికగా ఉన్నాయన్నారు. మరోవైపు సింగరేణి సంస్థకు సంబంధించిన 7 ఎల్ఇపి బొగ్గు గనిని మైనింగ్ టూరిజంగా గతంలో ఏర్పాటు చేసి ప్రస్తుతం మూసివేశా రన్నారు. దానిని యథావిధిగా ఏర్పాటు చేయా



లని అన్నారు. అంతేగాకుండా ఈ ప్రాంతంలో పారా గ్లైడిరగ్, హట్ బెలూన్స్, మైనింగ్ టూరిజం, టెంపుల్స్ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. నది ప్రాంతంలో బోటింగ్ తదితర ఏర్పాట్లను చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సెల్ఫ్‌డిఫెన్స్‌లో శిక్షణ అవసరం

-విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్

-విశ్వభారతిలో కరాటే బెల్ట్ గ్రేడిరగ్ టెస్ట్

గోదావరిఖని, ప్రభాతవార్త:





ప్రతీ ఒక్కరికి సెల్ఫ్‌డిఫెన్స్‌లో శిక్షణ అవసరమని విశ్వభారతి విద్యాసంస్థల ౹చెర్మన్ బందారపు యాదగిరి గౌడ్ అన్నారు. ఒకినావా కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, విశ్వ భారతి విద్యాసంస్థల సంయుక్త నిర్వహణలో శనివారం విశ్వ భారతి హైస్కూల్లో కరాటే బెల్ట్ గ్రేడిరగ్ టెస్ట్ జరిగింది. ఈ బెల్ట్ గ్రేడిరగ్ టెస్ట్‌లో విశ్వభారతి, నవోదయ, సెయింట్ జోసెఫ్ పాఠశాలల విద్యార్థులు దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కరాటే బెల్ట్ టెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు తమ విన్యాసాల ద్వారా పేరెంట్స్‌ను, కరాటే ప్రతినిధులను అబ్బురపరిచారు. తమ విన్యాసాలను నైపుణ్యాలను చూపించి బహుమతులు గెలుచుకున్నారు. బెల్ట్ టెస్ట్ అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు పాఠశాల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, చెప్యాల కేశవరావు, హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్, కరాటే మాస్టర్ మొండయ్య, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అందజేశారు. బెల్టుల ప్రధాన అనంతరం కరాటే ప్రతినిధులు తల్లిదండ్రులు విద్యార్థులు కరాటే గ్రాండ్ మాస్టర్ బ్లాక్ బెల్ట్ సెవెంత్ డాన్ మొండయ్యని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ బెల్ట్ టీచర్ కావ్య, బ్లాక్ బెల్ట్ క్రాంతి, అమృత్, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

-ఎకరాకు 50,000/ చొప్పున నష్టపరిహారం చెల్లించాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి

జూలపల్లి,ప్రభాతవార్త:



అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని, ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున చెల్లించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి డిమాండ్ చేశారు. నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి డ్యామేజ్ అయిన పంటలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్, కడారి అశోక్ రావు తదితరులతో కలిసి జూలపల్లి మండల కేంద్రంలో, వడుకపూర్ గ్రామాల్లో పరిశీలిం చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించుకున్న రైతుల కష్టాలు దయనీయంగా ఉన్నాయని, నోటికాడ అన్నం నేలపాలయిందనే రైతుల ఆవేదనను అర్థం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి తీవ్రంగా నష్టపోయిన మొత్తం రైతాంగాన్ని ఆదుకుని ప్రభుత్వం తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల అధ్యక్షులు కొప్పుల మహేష్, సీనియర్ నాయకులు పెంట లచ్చయ్య, కొమ్మ ఐలయ్య, తీగల అశోక్ గౌడ్, దొడ్ల రాజయ్య, పెద్దోళ్ల ఐలయ్య, దాడి రవీందర్, వేల్పుల ఓదెలు, గుమ్మడి శ్రీనివాస్, బొజ్జ సంపత్, మేరుగు కనకయ్య, వేంసాని కొమురయ్య, గడ్డం తిరుపతి రెడ్డి, కల్లెం శ్రీనివాస్ రెడ్డి, మల్లెత్తుల రాజు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## అకాల వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్న

జూలపల్లి ప్రభాతవార్త:



జూలపల్లి మండలం లోని వివిధ గ్రామాల్లో నిన్న రాత్రి కురిసిన వడగండ్ల వానకి మండలం మొత్తం 399 ఎకరాల మొక్కజొన్న పంట నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనా వేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష తెలిపారు. మండలం లోని జూలపల్లి, వడ్కపూర్, కుమ్మరికుంట గ్రామాలలోని మొక్కజొన్న, పొలాలను రైతులతో పాటు సందర్శించారు. క్షేత్ర స్థాయిలో ఏఈవో లు శ్రీవాణి, కిరణ్మయి, రాకేష్, రైతులు దొడ్ల శారద, గుర్రం భూమయ్య, చొప్పదండి నరేష్, శ్రావణ్, జగన్, సది, బండారి లచ్చయ్య, నాడెం లింగయ్య, బేరం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## క్యాలెండర్ పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 2వ ఇంక్లయిన్‌లో సింగరేణి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను అసోసియేషన్ జిడికె 2వ ఇంక్లయిన్ ఫిట్ సెక్రటరీ సల్కం రంజిత్ కుమార్ అధ్యక్షతన అసోసియేషన్ అధ్యక్షులు వసంత్ కుమార్, బిసి ౹లెజనింగ్ ఆఫీసర్ పెరుమాళ్ల శ్రీనివాస్, డాక్టర్ మధుల చేతుల మీదుగా యూనియన్ నాయకులకు, అధికారులకు, ఉద్యోగులకు శనివారం పంపిణీ చేశారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు వసంత్ కుమార్, బిసి ౹లెజనింగ్ ఆఫీసర్ పెరుమాళ్ల శ్రీనివాస్, డాక్టర్ మధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ వూట్ల దేవాచారి, ట్రెజరర్ దేవులపల్లి రాజేందర్, వైస్ ప్రెసిడెంట్ చందా శ్రీనివాస్, చిందం శ్రీనివాస్, కోలా మల్లేశం, హనుమాన్ల నవీన్ తదితరులున్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలన

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్‌లోని ఆర్టీసీ కాలనీ, చంద్రబాబు కాలనీలో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణం పనులను తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు శనివారం పరిశీలించారు. డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఐఎన్‌టియుసి నేతల సంబురాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జోడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారంగా తెలంగాణ శాసన సభలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించిన సందర్భంగా ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 ఆపరేషన్స్ సైట్ ఆఫీస్‌లో సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్ర పటాలకు వారు ఐఎన్‌టియుసి ఆర్జీ 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి పాలాభిషేకం చేశారు. గత 30 సంవత్సరాల నుంచి సబ్బండ వర్గాలు ఆశించిన వర్గీకరణ బిల్లును సాహసోపేతంగా ప్రవేశపెట్టి ఆమోదం చేయడం సింగరేణిలో ఉద్యోగులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని ఫిట్ కార్యదర్శి వెంకటస్వామి గౌడ్, సలీం, ప్రవీణ్ రెడ్డి, ఆరీఫ్, రవి కుమార్, కొండల్ రెడ్డి, చంద్రశేఖర్, తిరుపతి, తిరుమలేష్, సతీష్, రాజన్న, శ్రీనివాస్ తదితరులున్నారు.



## కరాటే ఆత్మ రక్షణకు తోడ్పడుతుంది

సిద్దార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త** విద్యార్థులు కరాటే నేర్చుకుంటే ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుందని సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత దాసరిపాల్ రెడ్డి విద్యార్థులకు సూచించారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు కరాటేలో ప్రతిభ ఘనపరిచిన వారికి బెల్టులను ప్రధానం చేసి మాట్లాడారు ఆత్మ రక్షణతో పాటు శారీర దృఢత్వానికి ఉపయోగపడుతుందని అన్నారు కరాటే లో రాణిస్తే ఉజ్జల భవిష్యత్ ఉంటుందని అన్నారు తమ విద్యాసంస్థలలో విద్యుత్ తో పాటు విద్యార్థులను అన్ని రంగాలలో నైపుణ్యంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు కరాటే మాస్టర్ శ్రీనివాస్ చీఫ్ ఎగ్జామినేటర్ వసంత కుమార్ సిద్ధార్థ ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు

## ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నేతలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి ఎస్సైగా నూతనంగా పదవి బాధ్యతలను చేపట్టిన మామిడాల సురేందర్ ను పలువురు కాంగ్రెస్ నేతలు కలిశారు ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఎస్సైని కలిసి స్వాగతం పలికి షాలువ కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు మాజీ కౌన్సిలర్లు కొట్టే అశోక్ పెనుమండ్ల మానస గంగయ్య గౌడ్, మాజీ సర్పంచులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తోడేటి డేవిడ్ గుర్రం రాజేందర్ రెడ్డి నాయకులు ముద్దం తిరుపతి గౌడ్ గుర్రం రమేష్ గౌడ్ కడారి శంకర్ తోడేటి సాగర్ కున మల్లా రాజశేఖర్ మావురం రాములు కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప సత్తు శ్రీనివాస్ కల్లపల్లి అజయ్ కుమార్ వైస్ చైర్మన్ రాజేందర్ ఆకుల సురేష్ నల్లల అఖిల్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## క్షేత్రస్థాయిలో నష్టపోయిన పంటల పరిశీలన

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండలంలో శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ అధికారులు మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ కాట్నపల్లి చొప్పదండి గ్రామాలలో నేలకొరిగిన మొక్కజొన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వంశీకృష్ణ ఏఈవోలు రైతులు మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి వంశీకృష్ణ మాట్లాడుతూ ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి మండలంలో శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన రైతన్నలకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దొంతి సారపు సంపత్ కోరారు మండలంలో మొక్కజొన్న పంటకు నష్టం వాటిలిందని ఎకరానికి పదివేల నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలని కోరారు లేకుంటే రైతులకు అండగా నిలిచి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

## కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

....జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్



**మల్యాల, ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఏప్రిల్ 11 నుండి 13 వరకు నిర్వహించే చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలను భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఘనంగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు, శనివారం కొండగట్టు ఆలయంలో జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా అధికారులతో కలిసి పరిశీలన జరిపారు, ఈ సందర్భంగా భక్తులకు ఎండ వేడిమి కలగకుండా చలువ పందిళ్లు ఏర్పడ్డ చేయా లన్నారు తాగునీరు ,మొబైల్, టాయిలెట్స్ అందుబాటులో ఉంచా లన్నారు, అంతేకాకుండా భక్తులు తలనీలాలు కోనేరు, బార్కెట్ల ను ఏర్పాట్లు చేయాలన్నారు, అనంతరం మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష జరిపారు, కొండగట్టు జయంతి ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి హనుమాన్ దీక్ష పరులు వేల సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, ఆలయంలో శ్రీ స్వామివారి దర్శనానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయాలన్నారు, జగిత్యాల ఆర్డిఓ డిపిఓ మదన్మోహన్ డిఎస్పీ రఘు చందర్, మల్యాల సిఐ నీలం రవి, ఎస్ఐ నరేష్ కుమార్, తహసిల్దార్ మునిందర్, ఎంపీడీవో స్వాతి, ఆలయ ఈవో శ్రీకాంత్ తోపాటు జగిత్యాల మున్సిపల్ మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు

## బాదిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం రాజారం గ్రామంలో శివరాత్రి లక్ష్మీర్నాజ,శివరాత్రి వెంకటి, పోతారం గ్రామంలో నిమ్మల మల్లయ్య లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ పరామర్శించారు, కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొండ పలకల రామ్ మోహన్ రావు పోతారం సింగిల్ విండో చైర్మన్ సాగర్ రావు నూక పల్లి సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, రాంపూర్ మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, నాయకులు ఎడిపల్లి అశోక్ పాల్గొన్నారు

## కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

మల్యాల, ప్రభాతవార్త



భారత రాష్ట్ర సమితి కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఈనెల 23న ముఖ్యఅతిథిగాహాజరు కానున్న టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశాన్ని విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కోరారు, ఈ మేరకు శనివారం మల్యాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు, కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ్ మోహన్ రావు పార్టీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్లు సాగర్ రావు మధుసూదన్ రావు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త




## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండలంలో శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే సోంకే రవిశంకర్ ప్రభుత్వాన్ని కోరారు ఈ మేరకు చొప్పదండి పట్టణం లోని వ్యవసాయ మార్కెట్లో తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు అనంతరం పలు గ్రామాలు పర్యటించి పడిపోయిన మొక్కజొన్న పంటలను పరిశీలించారు సందర్భంగా మాట్లాడుతూ నష్టపోయిన అన్నదాతలను గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి మాజీ జెడ్పిటిసిలు ఇప్పనపల్లి సాంబయ్య మాచర్ల సౌజన్య వినయ్ కుమార్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లిచంద్రశేఖర్ గౌడ్ మాడూరి శ్రీనివాస్ నలుమచ్ రామకృష్ణ కొత్తూరు మహేష్ పలువురు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు

## అక్రమ అరెస్టులను సహించేది లేదు

బంధారపు అజయ్ కుమార్ గౌడ్



**చొప్పదండి ప్రభాతవార్త,** అక్రమ అరెస్టులను సహించేది లేదని బి ఆర్ఎస్ వై నియోజకవర్గ అధ్యక్షులు బంధాల అజయ్ కుమార్ అన్నారు ఈ మేరకు బిఆర్ఎస్ వై , బిఆర్ఎస్ వి నాయకులను చొప్పదండిపోలీస్ స్టేషన్లో ముందస్తుగా అరెస్టు చేయడంతో ఆయన మాట్లాడారు బిఆర్ఎస్ వై, బిఆర్ ఎస్ వి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడంతో ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి చొప్పదండిపోలీస్ స్టేషన్కు తరలించారు. ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల యువజన విభాగం అధ్యక్షుడు మారం యువరాజ్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు భక్తి విజయ్ చొప్పదండి మండల ప్రధాన కార్యదర్శి జనప శేఖర్ చొప్పదండి విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు సిరవేణి శ్రీకాంత్ చొప్పదండి విద్యార్థి భాగం పట్టణ అధ్యక్షుడు నరేష్ రావణ్ మండల్ జనరల్ సెక్రెటరీ దాసరి అనిల్ మోదుంపల్లి రాజేందర్ పోరండ్ల నితీష్ ఎండి షరీఫ్ పాల్గొన్నారు.

## మల్యాల క్రాస్ రోడ్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై నరేష్

మల్యాల, ప్రభాతవార్త

కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్డు వద్ద ప్రయాణికులకు దాహార్తిని తీర్చేందుకుగాను స్వయంకృషి బజాజ్ డీజిల్ ఆటో యూనియన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రయాణికుల గమ్యాన్ని చేరవేర్చడంతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలు పాల్గొనడం అభినందనీయం అన్నారు, కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఊటూరి జలంధర్ , తంగళ్ళపల్లిలక్ష్మణ్, ఎనుగందుల సుధాకర్, ఇందూరి విలాస్ తోపాటు పలువురు డ్రైవర్లు పాల్గొన్నారు

# రాజన్న సిరిసిల్ల జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయండి

**- అసెంబ్లీలో ప్రస్తావించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



రాజన్న సిరిసిల్ల జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని అసెంబ్లీలో పర్యాటక శాఖ మంత్రి జూలపల్లి కృష్ణా రావు దృష్టికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీసుకెళ్లారు. శనివారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో పర్యాటకంగా సిరిసిల్ల జిల్లా అభివృద్ధి కోసం ఆయన పలు సూచనలు చేశారు. జిల్లాలోని మిడ్ మానేరు జలాశయాన్ని పూర్తి స్థాయిలో బోటింగ్, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. జిల్లాలోని ప్రధాన ప్రదేశాల్లో ఒక్కటైనా మిడ్ మానేరు, అనేక మంది పర్యాటకులను ఆకర్షించేలా మార్పులు అవసరమని ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రముఖ పవిత్ర స్థతమైన నాంపల్లి గుట్టపై రోప్ వే ఏర్పాటు చేసి, ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. రోప్ వే ఏర్పాటుతో భక్తులకు సులభంగా దర్శన భాగ్యం కలిగే అవకాశం ఉండటంతోపాటు పర్యాటక అభివృద్ధికి బలమైన ప్రోత్సాహం లభించనుందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న హరిత హోటళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రత్యేకంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థాన స్థలంలో నడుస్తున్న హరిత హోటల్‌ను ఆధునీకరించి మెరుగైన వసతులు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాలను మరింత అందంగా అభివృద్ధి చేయడంతోపాటు అనుబంధ దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కోరారు. ముఖ్యంగా మామిడిపల్లి శ్రీ సీతారామ స్వామి దేవస్థానం, సనుగుల శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయం, రుద్రంగి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, పోతారంలోని శ్రీ లొంగరామేశ్వర స్వామి ఆలయం, నాగారం శ్రీ సీతారామ ఆలయం, మన్నెగూడెం, భీమారంతోపాటు వేములవాడ నియోజక వర్గ పరిధిలోని ఇతర గుట్టలపై వెలసిన దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పర్యాటక అభివృద్ధి ద్వారా ప్రాంతీయ అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, భక్తులకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రతిపాదనలన్నీ త్వరలో అమలులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బిఆర్ఎస్ యువ నాయకుల ముందస్తు అరెస్ట్

కొనరావుపేట, ప్రభాతవార్త.

ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి తరలివెళ్తారని మండలానికి చెందిన బిఆర్ఎస్‌వి నాయకులు చీటినేని శివతేజ రావు, చక్రాల వేణులను కొనరావుపేట పోలీసులు శనివారం ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అరెస్టయిన బిఆర్ఎస్‌వి నాయకులు చీటినేని శివతేజ రావు, చక్రాల వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి 7శాతం నిధులు మాత్రమే కేటాయించిందని, విద్యా రంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి 30శాతం నిధులు కేటాయించాలని, ఎన్నికల ముందు ఇచ్చి ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్



చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

## డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలో నీటి ప్రాముఖ్యత, నీటి సంరక్షణ గూర్చి విద్యార్థులకు డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎ.శివ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులున్నారు

## ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి

కొనరావుపేట, ప్రభాతవార్త.

శాలి వాహన వంశ మూలపరుషుడు శాలి వాహన చక్రవర్తి మహారాజ్ జయంతి వేడుకలను కొనరావుపేట మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. శాలివాహన కుమ్మరి సంఘం అధ్యక్షులు వంగపల్లి పరశు రాములు ఆధ్వర్యంలో ఈ వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా శాలి వాహన చక్రవర్తి మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. ప్రపంచాన్ని ఏలిన యుగ పురుషుడు శాలివాహన చక్రవర్తి కుమ్మర కులస్తుడు కావడం గర్వకారణం అని, ఆయన జయంతిని రాజకీయాలకు అతీతంగా జరుపుకొని ఐకత్యను చాటడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సెస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, శాలివాహన కుమ్మరి సంఘం మండల, గ్రామ కమిటీల సభ్యులున్నారు.



## గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందాలన్నదే బిజెపి లక్ష్యం

**బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి**

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో గౌడ సంఘానికి కేంద్ర హోంశాఖ సహాయ మాత్యులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మంజూరు చేసిన మూడు లక్షల సిసి రహదారిని శనివారం గ్రామస్తులతో కలిసి జక్కుల తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా జక్కుల తిరుపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతుందని, కేంద్ర ప్రభుత్వ లక్ష్యాన్ని శరవేగంగా ముందుకు తీసుకెళ్లి, గ్రామాలను అభివృద్ధి చేయాలని పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ సంకల్పంతో ఉన్నారని, బండి సంజయ్ ప్రజాహిత యాత్రలో ఇచ్చిన వాగ్దానం మేరకు గ్రామాలలో సిసి రహదారులు మంజూరు చేయించినట్లు తెలిపారు. వేములవాడ రూరల్ మండలంలో 1.04 లక్షలు ( కోటి నాలుగు లక్షలు) మంజూరు చేసి గ్రామాలను అభివృద్ధి చేసే లక్ష్యంతో ఉన్నారని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేయడానికి వారి సహకారంతో అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్దామని అన్నారు. నిధులు మంజూరుకి కృషి చేసిన వేములవాడ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ చెన్నమనేని వికాస్,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ,సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వంగ పరశు రాములు గౌడ్, వంగ సత్తయ్య ,మల్యాల రాజు గౌడ్ ,రంగరాజు ఎల్లయ్య, దేవయ్య, సత్తయ్య, నారాయణ, పొన్నం శ్రీనివాస్, బిజెపి నాయకులు కట్ట శ్రీధర్ బాబు, అడ్డీక సంతోష్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ వార్త



## అంకాపూర్‌లో పంట క్షేత్రాల సందర్శన

చందుర్తి మార్చి ప్రభాతవార్త:



చందుర్తి మండల రైతులు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని పంట క్షేత్రాలను సందర్శించారు, అంకాపూర్ గ్రామం రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిచింది, చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో రైతులు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. వరి సాగుకు బదులు వాణిజ్య పంటలు సాగు చేస్తూ లాభాల పంటలు పండిస్తూ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిన అంకాపూర్ గ్రామంలోని రైతులను కలిసి ఏపే పంటలు సాగుచేస్తున్నారని, సాగు విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అత్యధికంగా మొక్కజొన్న, పసుపు, కూరగాయల సాగు చేస్తున్నట్లు అక్కడి రైతులు సాలే మోహన్ రెడ్డి, రాజలింగం, గంగారెడ్డి, కిషోర్ డ్డి వివరించారు. సాగు విధానంలో మెళకువలు పాటిస్తూ సేంద్రియ సాగుతో పంటల సాగులో అధిక దిగుబడులు సాధిస్తున్నామని తెలిపారు. ఆరుతడి పంటల సాగులో డ్రిప్ పద్ధతితో నీటి తడులు అంది స్తున్నామని వివరించారు. సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లను సందర్శించి విత్తన తయారీ విధానాన్ని అడిగితెలుసుకున్నారు, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మోహన్ రెడ్డి తో రైతుల సమావేశమయ్యారు, సేంద్రియ ఎరువుల వాడకం కలిగే లాభాల గురించి ఆగ్రోటిక్ సిఈవో సుభాష్, శాస్త్రవేత్త రాజు రైతులకు వివరించారు,చందుర్తి నుండి తరలి వెళ్ళిన వారిలో చందుర్తి రైతు సంక్షేమ సంఘంఅధ్యక్షుడు, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య రైతులు సంటి బాపురావు, దుమ్ము అంజయ్య, పెగ్గర్ల రమేశ్ రావు, పోతురాజు తిరుపతి,నలుమాచు రవీందర్ రెడ్డి, లచ్చిరెడ్డి, మహేశ్ తదితరులున్నారు.

## పంట పొలాలను పరిశీలించిన అధికారులు

చందుర్తి,మార్చ్22: ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షం, వడగండ్ల వాన అన్నదాతను ఆగమాగం చేసింది.పంట చేతికొచ్చే సమయంలో వడగండ్లు రైతులకు కన్నీళ్లు మిగిల్చాయి. మంచి దిగుబడి వస్తుందన్న సంతోషం ప్రకృతి వారిని ఎక్కువసేపు ఉండనీయలేదు.శుక్రవారం కురిసిన వర్షానికి నష్టపోయిన పంటల పరిశీలనకు వెళ్లిన అధికారులు అంచనాలు అందించే లోపే మళ్లీ వడగళ్ల వాన బీభత్సం సృష్టించి రైతులను అతలాకుతలం చేసింది. మండలంలోని సనుగుల, చందుర్తి, జోగాపూర్,మల్యాల శుక్రవారం కురిసిన వర్షానికి 90 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం,వడగళ్లతో కిష్టంపేట, మర్రిగడ్డ, సనుగుల,గ్రామాల్లో పంట పొలాలు నేలకొరిగి తీవ్ర నష్టం వాటిల్లినట్టు రైతులు వాపోయారు.ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా నష్టపోయిన పంటలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు, నష్టపోయిన రైతుల ను దుకోవాలని బిజెపి నాయకులు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.

## మద్యం సేవించిన ఏడుగురికి జరిమానా

**ఒకరికి జరిమానాతో పాటు 3 రోజుల జైలు శిక్ష**

చందుర్తి మార్చి 22 ప్రభాతవార్త:

మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన 8మంది మందు బాబులకు వేములవాడ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయి జైలు శిక్ష తో పాటు జరిమానా విధించినట్లు చందుర్తి ఎస్సై అంజయ్య తెలిపారు. గత వారం రోజుల వ్యవధిలో జరిపిన వాహనాల తనిఖీ సందర్భంగా మద్యం సేవించి పట్టుబడిన వారిని శనివారం కోర్టులో ప్రవేశపెట్టగా వీరిలో ఒకరికి 3 రోజులు జైలు శిక్ష,జరిమానా మిగతా ఏడుగురికి 2000 రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు, ఈ సందర్భంగా ఎస్సై అంజయ్య మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

# అవగాహన లేమితో మాట్లాడుతున్న పుట్ట మధు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్**

మంథని ప్రభాతవార్త:



ప్రజాస్వామ్యంలో అసెంబ్లీ బడ్జెట్ విషయంపై అవగాహన లేకుండా తప్పుడు ఆరోపణ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తన అవగాహన రాహిత్యాన్ని బయట పెట్టుకున్నాడని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, మండల ప్రచార కమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. శనివారం మంత్రి శ్రీధర్ బాబు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు అసెంబ్లీలో మంథని కి ప్రత్యేక బడ్జెట్ పెట్టలేదని మాట్లాడినా పుట్ట మధు గతంలో శాసనసభ్యునిగా పని చేసినపుడు అసెంబ్లీలో రాష్ట్రానికి సంబంధించిన బడ్జెట్ ప్రవేశ పెడతారని తెలవదా అని వారు ప్రశ్నించారు. తమ నాయకుడు శ్రీధర్ బాబు అంటే మంథని నియోజకవర్గంలోని ప్రజలందరూ శ్రీధర్ బాబు ను తమ కుటుంబ సభ్యునిగా అను కుంటారని అన్నారు. మంథని ప్రాంతం రాష్ట్రంలోనే అత్యున్నత అభివృద్ధి చెందిన ప్రాంతంగా రూపు దిద్దుకుంటుందని రానున్న రోజులలో అభివృద్ధి మార్కు మంథని లో కనబడుతుందని అన్నారు. మంథని ప్రాంతానికి మానేరు నుండి శివారం వరకు గోదావరి బ్రిడ్జ్, వెజ్ నాన్ వెజ్ మార్కెట్,నూతన మున్సిపల్ భవనం, అడవి సోమన్ పల్లి లో ఇంటిగ్రేటెడ్ స్కూల్లో, ఇందిరమ్మ ఇళ్లు, యువతీ యువకుల కోసం యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగులకు సబ్సిడీ రుణాలు రానున్నాయని అన్నారు. రామగిరి ఖిల్లా అభివృద్ధి కోసం ఐదు కోట్లు మంజూరు చేయడం జరిగిందని తొందరలోనే పనులు మొదలు పెడతారని, పర్యాటక రంగాన్ని రో ప్ వే ద్వారా మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన మంత్రి శ్రీధర్ బాబు పై గాని యువ నాయకులు శ్రీనుబాబు పైన గాని అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని,ఎన్నికలలో నీకు ప్రజలు బుద్ధి చెప్పినా కూడా నీ ఉనికిని కాపాడుకోవాలని తమ నాయకులను విమర్శిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రమ సురేష్ రెడ్డి, బూడిద శంకర్, జనగామ నర్సింగరావు, మంథని సత్యం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్, అజీమ్ ఖాన్, మంథని సురేష్, పెంద్రు ప్రభాకర్ రెడ్డి, రావికంటి సతీష్, లైసెట్టి రాజు, గూటికారి కిషన్ తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, బీసీ సెల్ డివిజన్ ఉపాధ్యక్షులు గొటికరి కిషన్ జి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజీమ్ ఖాన్, పేరవేనా లింగయ్య,పెంద్ర్ ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ లు దొరగొర్ల శ్రీనివాస్ చంద్రు రాయమల్లు, మధు, రవికంటి సతీష్,లైసెట్టి రాజు,మంథని సమ్మయ్య,కాసిపేట బాపు,అక్కపాక సది,బూడిద రంజిత్,మంథని శ్రీనివాస్,జనగామ సడవలి, పోగుల సాగర్, ఎరుకల రమేష్ బాబు,పోరండ్ల రంజిత్,ఎరుకల సురేష్,పార్వతి కిరణ్,బూడిద రమేష్,చంద్రు విజయ్,ఎరుకల మోహన్ సాయి, అట్టెం వినయ్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త



# నేడు సామూహిక గీతా పారాయణం

**నిర్వాహక కమిటీ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్**

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సనాతన ధర్మ ప్రచార సమితి, శ్రీసీతారామ సేవాసదన్ ల సంయుక్త ఆధ్వర్యంలో మంథనిలోని శివకిరణ్ గార్డెన్స్ లో ఆదివారం భారీ ఎత్తున సామూహిక పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కార్యక్రమ నిర్వహక కమిటీ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ సనాతన ధర్మ ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంథెన శ్రీనివాస్ తో కలిసి వొడ్నాల శ్రీనివాస్ బృందం శనివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో భగవద్గీత విజయోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఇప్పటి వరకు ఎక్కడ జరగని విధంగా వేదగడ్డగా నిలిచిన మంత్రపురిలో 665 రోజులపాటు నిరంతరాయంగా 665 ఇండ్లలో గీతా పారాయణాన్ని నిర్వహించడం శుభ పరిణామం అన్నారు.ఆదివారం జరిగే కార్యక్రమంలో 5 వేల మంది భక్తులతో సామూహిక గీతా పారాయణాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుగా ఈకార్యక్రమం ప్రపంచ రికార్డును సాధించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రవచకులుగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, విశిష్ట అతిథిగా సిఎల్ విజయరాజం తో పాటు పలువురు వక్తలు హాజరవుతున్నట్లు తెలిపారు. భక్తులను ఉద్దేశించి ప్రసంగించేందుకు ఎనిమిది మంది స్వామీజీలు ప్రత్యేకంగా మంథని కి వస్తున్నట్లు తెలిపారు. స్థానిక శ్రీ లక్షీ ్మనారాయణ ఆలయం నుంచి ఉదయం 8:30 గంటలకు శోభయాత్రను నిర్వహించిన అనంతరం శివ కిరణ్ గార్డెన్స్ లో భారీ సామూహిక గీత పారాయణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రంలోని 70 ప్రాంతాలకు చెందిన గీత పారాయణ భక్తులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్ గుప్తా, వేదగోని రాజమోళి గౌడ్, పుప్పాల విక్రమ సింహారావు, కొండమేన అశోక్ కుమార్, బండారి సురేష్, ప్రాయాకర్ రావు కృష్ణమూర్తి, మాడిశెట్టి సత్యనారాయణ, మంథని శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# శ్రీ వైద్య ఫౌండేషన్ పటేల్ ఐ కేర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

మంథని రూరల్ ప్రభాతవార్త:



శ్రీ వైద్య ఫౌండేషన్ పటేల్ ఐ కేర్ మంథని వ్యవస్థాపకులు చైర్మన్ బుద్దర్థి సతీష్ కుమార్ (ఆప్తలమిక్) ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం మంథని మండలంలోని బట్టుపల్లి గ్రామంలో శనివారం ఏర్పాటు చేశారు. ఉచిత గుండె నిర్ధారణ పరీక్షలు , రక్త పరీక్షలు కంటి శుక్లాలు టెరిజం గ్లోకోమా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరనికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి శిబిరంలో పరీక్ష చేయించుకున్నారు. వీరికి ఉచితంగా ఆపరేషన్లు చేయడం జరుగుతుంది అని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బందేల లక్ష్మణ్, మేకల మధు,కండెల సమ్మయ్య, మేకల లచ్చయ్య కారోబార్ అప్పల మల్లేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# మేరీ మీడియా ట్రిక్స్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ సంబరాలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని సూరయపల్లె లోని మేరి మీడియా ట్రిక్స్ హై స్కూల్లో గ్రాడ్యుయేషన్ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. యూకేజీ పూర్తి చేసుకుని ఫస్ట్ క్లాసులోకి అడుగుపెడుతున్న విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. చీఫ్ గెస్టుగాపూర్వ విద్యార్థులైన డాక్టర్, ఫ్రాన్సిస్,డాక్టర్ మెస్లీ, హాజరై ఈ స్కూల్లో అందుతున్న నాణ్యమైన విద్య గురించి, స్కూలుతో ,స్కూల్ టీచర్లతో ఉన్న అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సిస్టర్ సునీ సెబాస్టియన్ మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, మొబైల్ కు దూరంగా ఉంచి చదువుపై శ్రద్ధ పెంచేలా ఇంట్లో వాతావరణం కల్పించాలని ఈ సందర్భంగా తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మేరీ జోసెఫ్, స్కూల్ టీచర్స్, క్లాస్ టీచర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చేతల్లో అభివృద్ధి చూపుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

**- జీర్ణించుకోలేకనే విమర్శలకు దిగుతున్న మాజీ జడ్పి చైర్మన్ పుట్ట**

**- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**

ముత్తారం, ప్రభాతవార్త.

మంత్రి శ్రీధర్‌బాబు మంథని నియోజక వర్గాన్ని చేతల్లో అభివృద్ధి చేసి చూపుతున్నారని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం వారు మాట్లాడుతూ మంథని నియోజక వర్గ సమగ్ర అభివృద్ధికి అనేక నిధులను మంత్రి శ్రీధర్‌బాబు తీసుకు వస్తున్నారని అన్నారు. ప్రదానంగా చిన్న కాళేశ్వరానికి 2వేల కోట్లుకు పైగా నిధులు తీసుకు రాగా, అదేవిధంగా రింగ్ రోడ్డుకు 130 కోట్లు, గోదావరి నదిపై వంతెన నిర్మాణానికి 120 కోట్లు, కాళేశ్వరంలో పర్యాటక అభివృద్ధికి 115 కోట్లు, మంథని గంగాపురి నుంచి ఒడేడు వరకు 60 కోట్లతో డబుల్ రోడ్డు, 50 కోట్లతో మంథనిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఒడేడు బ్రికి 41 కోట్లు, ఖమ్మంపల్లి నుంచి ఒడేడుకు 30 కోట్లు, 5 కోట్ల మాస్టర్ ప్లాన్‌తో రామగిరికి పర్యాటక సిరి, ఎల్ మడుగు ఎక్కో పార్క్ అభివృద్ధికి 2 కోట్లు, గోదావరి నది తీరంలో గౌతమేశ్వర ఘాట్ తీరానికి 2 కోట్లు ఇలా అనేక నిధులు మంజూరు చేయించారని అన్నారు. మంథని నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక రానున్న రోజుల్లో ఉనికిని కొల్పోతానన్న భయంతోనే మాజీ జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మంత్రి శ్రీధర్‌బాబుపై ఆరోపణలు, అసత్యపు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చూస్తున్నారని అన్నారు. ప్రజలు ఎవరూ కూడా ఆయన మాటలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, యువజన కాంగ్రెష్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్, పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడవేన సంపత్, బిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమార స్వామి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బియ్యాని శివకుమార్, ముత్తారం తాజా మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ తదితరులున్నారు.



# రౌడీ షీటర్లు సత్ ప్రవర్తనతో మెలగాలి

**పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని సమాజంలో మంచి నడవడికలతో ఉండాలని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు. శనివారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ పరిధిలోని సుల్తానాబాద్, పొత్కపల్లి, కాల్వ శ్రీరాంపూర్, జూలపల్లి, పోలీస్ స్టేషన్ లలో రౌడీ షీటర్లుగా నమోదైన 41 మందికి సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఏసిపి మాట్లాడుతూ క్షణిక ఆవేశంలో వివిధ సందర్భాలలో అనేక కేసులలో చిక్కుకొని సమాజంలో నివసించే వారితో గొడవలకు దిగి రౌడీ షీటర్ గా నమోదైన వారు రానున్న రోజుల్లో ప్రజలందరితో సక్రమంగా వ్యవహరించాలని ఎట్టి పరిస్థితుల్లో గొడవలకు, బెదిరింపులకు, అల్లర్లకు, తావు ఇవ్వద్దని ఒక్కసారి రౌడీ షీటర్ గా నమోదైన వారు పదేపదే కేసులకు పాల్పడితే వారి జీవితం అంధకారం అవుతుందని అది తెలుసుకొని వ్యవహరించాలని ఎట్టి పరిస్థితిలో అల్లర్లకు తావు ఇవ్వవద్దని సమాజంలో సత్ప్రవర్తనతో ఉంటే నమోదైన రౌడీషీటర్ ను సైతం తొలగించే అవకాశాలు ఉంటాయని రౌడీషీటర్ గా నమోదైన వారు తమ కుటుంబాన్ని విచ్ఛినం చేసుకోకుండా సమాజంలో ప్రజలందరితో కలిసి సుఖసంతోషాలతో జీవించే విధంగా వ్యవహరించాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రావణ్ కుమార్, వెంకటేష్, రమేష్ గౌడ్, సి హెచ్ సన్నత్ కుమార్ లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

గొల్లపల్లి ప్రభాతవార్త :



వాతావరణ మార్పుల వల్ల శుక్రవారం రాళ్లతో కూడిన అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ గొల్లపల్లి మండలంలోని లక్షీ మ్రపూర్ మాజీ ఎంపిటిసి గోవిందుల లావణ్య జలపతి వ్యవసాయ అధికారి కరుణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం కురిసిన అకాల వర్షానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతుల పంటలు చేతికందే దశలో నష్టపోయారనీ ఆవేదన వ్యక్తం చేశారు అధికారులను పంటలను పరిశీలించి నష్ట పరిహారం అంచనా వేసి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మొక్క జొన్న, నువ్వు, వరి, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారనీ ఈ సంవత్సరం రైతుకు దిగుబడి లేక పెట్టు బడి రాక రైతులు ఇబ్బంది పడుతున్నారు. దానికి తోడు ఈ అకాల వర్షం రైతును తీవ్ర నష్టానికి గురి చేసింది. ఈ మేరకు శనివారం నాడు మండల వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని గొల్లపల్లి మండల వ్యవసాయ అధికారిని కరుణ వినతి పత్రం అందచేశారు.

## చిన్న పాటి వర్షానికే చెరువులను తలపిస్తున్న రోడ్లు

**- డ్రైనేజీ మార్గం లేక రోడ్లపై నిలుస్తున్న వర్షపు నీరు**

ఎండపల్లి, ప్రభాతవార్త:



చిన్నపాటి వర్షానికే రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి మండలంలోని రాజా రాంపల్లి గ్రామ భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా వర్షపు నీరు వెళ్లే మార్గం లేక రోడ్డుపైన నీరు నిలిచి రోడ్లు చెరువులను తల పిస్తున్నాయి. వర్తక వాణిజ్య రంగంలో దిన దినాభివృద్ధి చెం దుతున్న రాజరాంపల్లి గ్రామంలో రాష్ట్ర రహదారి వెం బడి జగిత్యాల మార్గంలో కొత్తగా నిర్మిస్తున్న ఇళ్లకు కూడా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు వర్షపు నీరు రోడ్ల పైన చేరి వాహన చోదకులకు పాదాచారులకు సమస్యగా మారింది. రాబోయే వర్షాకాలంలో వర్షాలకు సమస్య తీవ్రమయ్యే అవకాశం ఉందని ఇప్పటికైనా గ్రామంలో నూతనంగా అవసరమైన చోట డ్రైనేజీ లను నిర్మించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అకాల వర్షానికి సుమారు 350 ఎకరాలు పంట నష్టం

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో శుక్రవారం రోజు పడిన అకాల వర్షానికి బుగ్గారం మండలంలోని వివిధ గ్రామాల్లో వరి మొక్కజొన్న పంటలు దెబ్బతినడం జరిగింది. శనివారం ఉదయం మండల వ్యవసాయ అధికారిని అక్షి త వారితోపాటు వ్యవసాయ విస్తరణ అధికారులు నవీద్ , శ్రీనివాస్ అన్ని గ్రామాలలోని దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను సందర్శించి ప్రిలిమినరీ డ్యామేజ్ రిపోర్ట్ తయారు చేయడం జరిగింది అన్నారు. ఈ రిపోర్ట్ ను ఉన్నత అధికారుల దృష్టికి పంపించి తదుపరి క్రాప్ డ్యామేజ్ సర్వేకి అంచనాగా పంపడం జరిగింది. మండలంలో నష్టపోయిన గ్రామాలను పరిశీలించిగా వరి పది ఎకరాలు మొక్కజొన్న 250 ఎకరాల వరకు పడిపోయినట్టు గుర్తించారు.

## జగిత్యాల మున్సిపల్ కమిషనర్ గా స్పందన

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల మున్సిపల్ కమిషనర్గా స్పందన శనివారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జి కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చిరంజీవి స్థానంలో కమిషనర్ గా స్పందన నియమితులు కాగా శనివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ స్పందన కు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిషనర్ స్పందన మాట్లాడుతూ పట్టణ పారిశుధ్యానికి పెద్దపీట వేస్తూ, పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు కృషి చేస్తామన్నారు

## ప్రజా సమస్యల గురించి మాట్లాడితే అరెస్టులా

**బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చందు**

గొల్లపల్లి ప్రభాతవార్త :



ప్రజా సమస్యల గురించి మాట్లాడితే ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షుడు ఆవారి చందు ధ్వజమెత్తారు. బిఆర్ఎస్వి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో బిఆర్ఎస్వి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసులను అడ్డం పెట్టుకొని రాజరిక పాలన సాగిస్తున్నారని విమర్శించారు ప్రజా సమస్యల గురించి మాట్లాడితే ముందస్తు అరెస్టులతో నిర్బంధించడం ఆప్రజాస్వామికమని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడగడం తప్ప అని హామీలు అమలు చేయకుండా రానున్న రోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు ముందస్తు అరెస్ట్ అయిన వారిలో బోడ్ల గంగాధర్, చింతకుంట శ్రీనివాస్, ఆవుల సాయి, దత్తాద్రి తదితరులను ముందస్తు అరెస్ట్ చేశారు

## పంట నష్టంపోయిన రైతులను పరామర్శించిన వేముల సుభాష్

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో నిన్న కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ తో మండల నాయకులు బుగ్గారం మరియు ఇతర గ్రామాలలో పర్యటించి పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు అడిగి విషయాలు తెలుసుకున్నారు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం తో ప్రతీ రైతును ఆదుకుంటామన్నారు ఎదురుగాళ్లతో కూడిన వాన రావడంతో మండలంలో సుమారుగా 200 ఎకరాల్లో మొక్క జొన్న పంటకు నష్టం వాటిల్లినట్టు ప్రాథమికంగా నిర్ధారించామని వ్యవసాయ విస్తరణ అధికారి పంటను పరిశీలించారు ధాన్యం పూర్తిగా పరిపక్వతకు రాని పంట నేలకు ఒరిగినట్టు గుర్తించామని ఆయన చెప్పారు మండల అధ్యక్షుడు వేముల సుభాష్ నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసానిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, మండల యూత్ అధ్యక్షులు సిగిరి అంజిత్, తాడేపు లింగన్న, దసర్తి పోసన్న, నక్క శంకర్, దూడ తిరుపతి, కేతిరెడ్డి, వెల్గొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కస్తూరి మల్లేష్, రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## అకాల వర్షం.. తీరని నష్టం

**-ఈదురు గాలులకు నేలరాలి**
**-దెబ్బతిన్న మొక్కజొన్న పంట**
**-లబోదిపోమంటున్న మొక్కజొన్న పంట రైతులు**

ఎండపల్లి ప్రభాతవార్త:

మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షాలకు, ఈదురు గాలులకు మొక్కజొన్న పంట నేలరాలింది, తెల్లారేసరికి పంట చేనులోకి వెళ్లి చూసేసరికి రైతు కంట కన్నీరు ఆగలేదు, మండలంలోని ముంజంపల్లి, కొండాపూర్, శానాబండ, పాత గూడూర్, గొడిసెల పేట, పలు గ్రామాల్లో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి భారీగా నష్టపోయామని మొక్కజొన్న రైతులు లబోదిబోమంటున్నారు, ఎంతో ఆరుగాలం కష్టించి, ఈదురు గాలు లకు భారీ వర్షం కురవడంతో పొలాల్లోనే పంట నేలకొరిగింది ఎకరాకు సుమారుగా 90 వేల పెట్టుబడి పెట్టామని పంట చేతికందే సమయంలో అకాల వర్షం తమను నట్టేట ముంచిందని రైతులు వాపోతున్నారు ,మొక్కజొన్న పంటలకు నష్టపరిహారం అందించి ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు



గత కొన్ని సంవత్సరాలుగా శానబండ శివారులో రెండు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంట వేయడం జరిగింది, శుక్రవారం కురిసిన భారీ వర్షం ఎదురుగాళ్లకు ఎకరానికి పైగా మొక్కజొన్న పంట నెలకొరిగింది, ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలి.

**– సింగిరెడ్డి పున్నంరెడ్డి, ముంజంపల్లి**



శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి క్షేత్రస్థాయిలో ఎండపల్లి మండల పరిధిలో కొండాపూర్ ముంజంపల్లి శానబండ పాత గూడూర్ పడకల్ గుడిసెలపేట గ్రామాల్లో నష్టపోయిన పంట పొలాలని మొక్కజొన్న పంటలను తహసిల్దార్ రవికాంత్, వ్యవసాయ అధికారి మహేష్ , వ్యవసాయ విస్తరణ అధికారులు, సందీప్ మోనిక లావణ్య హెచ్ ఓ యోహన్ లు సందర్శించడం జరిగిందని ప్రాథమిక సర్వే ద్వారా పంట నష్టాన్ని ప్రాథమికంగా అంచన వేయడం జరిగింది, మండల వ్యాప్తంగా మొక్కజొన్న పంట 110 ఎకరాల్లో, అలాగే వరి పంట 3 ఎకరాల్లో నేలకొరిగిందని వారు తెలిపారు

**–మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్**

## పంట నష్ట పరిశీలన

పెగడపల్లి, ప్రభాతవార్త:

శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులు అకాల వర్షంతో నష్టపోయిన పంటలను పెగడపల్లి తాసిల్దార్ రవీందర్ ,ఏవో శ్రీకాంత్ శనివారం పరిశీలించారు. రాములపల్లి, నంచర్ల, పెగడపల్లి గ్రామాల పరి ధిలో నష్టపోయిన పంటలను, నేల రాలిన మామిడికాయలను పరిశీలిం చారు. నష్టపోయిన పంటల నివేదికను ప్రభుత్వానికి పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, ఏఈఓ సరోజిని ,పెగడపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, నాయకులు చాట్ల విజయ భాస్కర్, కడారి తిరుపతి, చెట్ల కిషన్, ఐలేని వంశీధర్ రావు, నీరటి రాజేందర్, దీకొండ మహేందర్ తడగొండ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులను మోసం చేస్తే పుట్టగతులుండవు

**-ప్రభుత్వాలను మార్చే సత్తా రైతులకే ఉంది**

**కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై మండిపడ్డ**

**-కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



దేశానికి అన్నం పెట్టే రైతన్నలను.. దేశ సరిహద్దులను కాపాడే జవాన్లను మన రెండు కండ్లలా గుండెల్లో పెట్టి చూసుకోవాలని రైతులను మోసం చేసే పాలక ప్రభుత్వాలకు భవిష్యత్తులో పుట్టగతులుండవని, మడమ తిప్పిన ప్రభుత్వాలను మార్చే సత్తా రైతులకు ఉందని, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై పరోక్షంగా మండిపడ్డారు. శనివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె)లో నిర్వహించిన అధిక జనసాంద్రత పద్దతిలో పత్తిసాగు (తెల్లబంగారం) కిసాన్‌మేళాకు కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఈ కార్యక్రమానికి కెవికె సీనియర్ శాస్త్రవేత్త కె వెంకటేశ్వర్‌రావు, డైరెక్టర్ శేఖర్ మినన్, బిజెపి జిల్లా గంగాడి కృష్ణారెడ్డిలు హజరైయ్యారు. జ్యోతి ప్రజ్వళన అనంతరం సమావేశంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, సంబంధిత అధికారులు శాస్త్రీయ పద్దతుల్లో పంటల పరిరక్షణ అధిక దిగుబడుల సాధ్య, అసాధ్యాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలు పక్కనపెట్టాలని, అన్ని రంగాలలో రైతులను ఆదుకోవాలని బండి సంజయ్ అన్నారు. గ్రామస్థాయి నుండి పై స్థాయి వరకు రైతులే ఉత్పత్తి సంఘాలుగా ఏర్పడి అధిక లాభాలు పొందేలా శ్రమించాలన్నారు. రాష్ట్రంలో ఎప్పుడైన ఎన్నికలు రాగానే, ఆచారణకు అమోదయోగ్యం కానీ హామీలు ఇచ్చి, అధికారం చేజెక్కించాక.. వాటిని అమలు చేయకుండా, రైతులను మోసం చేసే రాజకీయ పార్టీలకు పుట్టగతులు ఉండవని, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. దేశ చరిత్రలో అనాధిగా రైతులు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఎడ్చిన వ్యవసాయం బాగుపడ్డ చరిత్ర లేదన్నారు. రాష్ట్రంలో, దేశంలో రైతులు తల్చుకుంటే ప్రభుత్వాలను మార్చివేయగలరని ఆయన అన్నారు. రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలను పక్కనపెట్టి, అన్నం పెట్టే రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేయల్సిన అవసరం ఉందన్నారు. రైతులు కన్నెర్ర చేస్తే.. ప్రభుత్వాలను మార్చివేయగలరని బండి అన్నారు. రైతులే వ్యవసాయ ఉత్పత్తిదారులుగా మారి, సంఘాలుగా ఏర్పడవల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో నరేంద్ర మోడి ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఎఫ్‌పివో వ్యవస్థను బలోపేతం చేయవల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ, జౌలి శాఖ సహాకారంతో జమ్మికుంటలోని కెవికె ఆధ్వర్యంలో ఈరోజు ఏర్పాటు చేసిన అధిక సాంద్రత పద్దతిలో పత్తిసాగుపై కిసాన్ మేళా కార్యక్రమం నిర్వహించడం హర్షనీయమన్నారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం పరిధిలోని రైతులకు వారు అందిస్తున్న సేవలు భేష్ అని బండి సంజయ్ కొనియాడారు. ఆపదలో ఆదుకునే ఆప్తబందువు తెలంగాణ రాష్ట్రంలో 43లక్షల 76వేల 43ఎకరాలలో రైతాంగం పత్తిసాగు చేస్తున్నారని, ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 44వేల 675 ఎకరాలలో సాగు అవుతుందని, పాత పద్దతిలో పత్తిసాగు చేయడం రైతులకు భారమైపోతున్నదని, ఆకాలవర్షాలు, గులాబి పురుగు దాడి వల్ల పెట్టుబడి ఖర్చులు అధికంగా పెరిగి, రైతున్నలు అప్పులపాలు అవుతున్నారని, పత్తి పంట పండించడానికి వెనుకడుగు వేస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేసారు. దీని వల్ల వస్త్ర పరిశ్రమ దెబ్బతినే ప్రమాదం పొంచిఉందన్నారు. రైతాంగం పాత పద్దితిలో ఎకరాకు 5,555-7,400 వరకు పత్తి మొక్కల సాగు చేయగల్గుతున్నాము. అట్లాగే పంట కాలవ్యవధి 180రోజులు పడుతున్నదని, రెండో పంటకు అవకాశం కూడా లేదని, మిషన్ల ద్వారా పత్తిని తీసే అవకాశం కూడా లేదని, కూలీలతో 3-4 సార్లు పత్తి వేరించవల్సిన రావడంతో సాగు వ్యయంలో 25శాతం కూలీలకే చెల్లించవల్సి వస్తుందని బండి సంజయ్ వివరించారు. రైతాంగం నష్టపోకుండా అదిక సాంద్రత పద్దతిలో నూతన పత్తి విదానంలో సాగు చేయడం వల్ల రైతులకు ఎంతో మేలు చేస్తున్నారు. ఈ నూతన శాస్త్రీయ పద్దతిలో ఒక్కో ఎకరాకు 14వేల నుండి 29వేలకుపైగా పత్తి మొక్కలు వచ్చేలా విత్తనాలు విత్తుకోవచ్చని, ఈ విధానం వల్ల ఎకరాకు 10-12వేల క్వింటాళ్ల పత్తి దిగుబడికి అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారన్నారు. పత్తిని ఒకేసారి తీసుకోవచ్చని, మిషన్ల ద్వారా పత్తిని తీసే పద్దతులపై పరిశోధనలు జరుగుతున్నాయని, కూలీల భారం ఒక ఉండదని, 150రోజుల్లోనే పంట చేతికి వస్తుందని, ప్రత్యామ్నాయంగా రెండో పంట వేసుకునే అవకాశం వస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ విధానం దా ్వరా భూమిలో భూసారం పెరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున భూసార పరీక్షలను నిర్వహిస్తుందన్నారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) గత యడాది 105మంది రైతులతో 208 ఎకరాలలో అధిక సాంద్రత పద్దతిలో పత్తి సాగు చేయడం ద్వారా ఒక్కో రైతుకు ఎకరాకు 3500-4500 రూపాయల ప్రోత్సాహాన్ని మోడి ప్రభుత్వమే నేరుగా అందిస్తుందని కేంద్ర హోం సహయ మంత్రి బండి సంజయ్ ఆశేశంగా వచ్చిన రైతులకు విజ్ఞప్తి చేసారు. ఈ యేడాది 260 మంది రైతులతో 508 ఎకరాలలో శాస్త్రీయ విధానంలో పత్తి సాగు చేస్తున్నారని, వీరి ఖాతాల్లో 13లక్షల రూపాయలు జమ కానున్నాయని మంత్రి సంజయ్ తెలిపారు. అదే విధంగా రైతులే ఉత్పత్తిదారు సంస్థలుగా ఎఫ్‌పిఓ (ఫార్మర్ ప్రోడ్యూసర్ ఆర్గనైజేషన్స్)గా ఏర్పడ్డాలన ్నది భారత ప్రధాని మోడి సంకల్పం అన్నారు. దేశ వ్యాప్తంగా 10వేల ఎఫ్‌పివో ఏర్పాటుకు లక్ష్యంగా చేసుకుని, 2021 నుండి 6865కోట్లు కేటాయించి, ఒక్కో ఎఫ్‌పివోకు 15లక్షల వరకు సహాయం ఎఫ్‌పివోల అర్హతను బట్టి రెండు కోట్ల వరకు సహాయం చెల్లించడం జరుగుతుందన్నారు. దక్షిణ భారతదేశంలోనే ముల్కనూర్ పాల ఉత్పత్తిదారుల సంఘం మాధిరిగా పత్తి రైతులంతా ఎఫ్‌పివోగా ఏర్పడాలని నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు వంటివి రైతులకు సరఫరా చేయాలని సభ్యుల కోసం అవసరాలకు అనుగుణంగా యంత్రాలు, సామాగ్రిని అందుబాటులో ఉంచాలని, రైతులు సభ్యులు పండించే పంటల అమ్మడం కోసం ఒకే చోటుకు చేర్చాలని, వ్యవసాయ ఉత్పత్తులను శుద్ధిచేయడం, వాటిని పరిక్షించడం, క్రమబద్ధీకరించడం, గ్రేడింగ్ చేయడం, ప్రాసెసింగ్ చేయడం వంటి పద్దతులను పెంచి వాటి విలువలను పెంచి అధిక లాభాలు రైతులు సాధించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. రైతులు వ్యవసాయంలో కోటీశ్వరులుగా కావాలన్న సంకల్పంతో భారత ప్రభుత్వం అన్ని విధాల రైతాంగానికి సహాకరిస్తుందన్నారు. అనంతరం మహిళలకు గిరిరాజ కోడి పిల్లలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి మోర్చా ప్రదాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జిల్లా బిజెపి ఉపాధ్యాక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, వ్యవసాయ శాఖ అధికారులు హుజురాబాద్ ఎడిఎ సునీత, మండల వ్యవసాయ అధికారి ఖాదర్, పలు మండలాల విస్తరణ అధికారులు, కెవికె శాస్త్రవేత్తలు, బిజెపి నాయకులు సంపెల్లి సంపత్‌రావు, జమ్మికుంట మండల అధ్యక్షులు కొలకాని రాజు, బిజెపి సీనియర్ నాయకులు జీడి మల్లేష్, దేవేందర్‌రావు, నర్సింహరాజు, పొనగంటి రవి, మహేందర్, రమారెడ్డి, ఆదిరెడ్డి, గణేష్, విజేందర్, నిరూపరాణిలతో పాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు. ఈ కిసాన్ మేళా సదస్సుకు అధికారులు, రైతులతో పాటు సమావేశం ప్రారంభంలోనే సమావేశ ప్రాంగణంలోకి నాగసర్పం వచ్చి, కొంత సేపు హల్‌చల్ సృష్టిచింది. అనంతరం బయటకు వెళ్లిపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

# గంటకు వందల కోట్ల వ్యాపారం

**- పదుల సంఖ్యలో ఆత్మహత్యలు**

**-బెట్టింగ్ యాప్‌లను ఆపేదెలా ?**

కొనరావుపేట, ప్రభాతవార్త.

బెట్టింగ్ యాప్‌ల పేరుతో గంటకు వందల కోట్ల వ్యాపారం జరుగుతోంది. రోజుకు పదుల సంఖ్యలో ఆత్మహత్య చోటు చేసుకుంటున్నాయి. పట్నమే కాదు... ప్రతి పల్లెకూ విస్తరించింది ఈ బెట్టింగ్ మార్కెట్. కోట్లాది మంది సంపాదనలో 50శాతానికి పైగా బెట్టింగ్ పైనే పెడుతున్నారు. మరలాంటి బెట్టింగ్ మాఫియాను మట్టుబెట్టేదెలా ? యాప్‌లన్ ఆపెదెట్లా ? నిర్వహకులపై ఫోకస్ సర్వే... అసలు ట్రాక్ చేసేదెలా ? బెట్టింగ్ యాప్ ప్రమోటర్లపై కేసులు పెట్టారు. చాలా మందిని విచారణకూ పిలిచారు. పలువురిని అరెస్ట్ కూడా చేశారు. పరారీలో ఉన్న వాళ్ల కోసం వేట సాగిస్తూనే ఉన్నారు. ఇదంతా సరే... అసలు బెట్టింగ్ అన్నదే లేకుండా చేయడం సాధ్యమేనా? నిర్వహకులను పట్టుకోవడం అయ్యే పనేనా ? ఇప్పుడిదే పెద్ద సవాల్‌గా మారింది.

నిర్వహకులను పట్టుకోవడం...అలాగే ఊసర వెల్లిలా రంగులు మార్చే యాప్‌లను నియంత్రించేందుకు టెక్కీలను సైతం రంగంలోకి దించుతున్నారు. బెట్టింగ్ యాప్‌లపై ప్రజల్లోనూ అవగాహన పెంచేందుకు సిద్ధమవుతున్నారు. ఇక ఐపిఎల్‌తో ఇప్పుడు పోలీసులకు బిగ్ టాస్క్ వచ్చి పడింది. బెట్టింగ్ రాయుళ్ల బెస్ట్ టైమ్‌గా భావించే ఈ ఐపిఎల్‌లో కోట్ల రూపాయల బెట్టింగ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. గెలుపోటములపైనే కాదు... బంతి బంతికి బెట్టింగ్‌లు నడుస్తుంటాయి. దీంతో నిఘా పెంచారు. పోలీసులు. బెట్టింగ్ బాబుల బెండు తీయడమే కాదు... నిర్వహకుల అంతు చూసేందుకు సిద్ధమయ్యారు. మరి చూడాలి ఈ బెట్టింగ్ మాఫియాను ఎలా కట్టడి చేస్తారో..!

## భద్రాచలంలో సీతారాముల కళ్యాణోత్సవానికి మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం

మంథని ప్రభాతవార్త:



ఏప్రిల్6న భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు దేవాలయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య కమిషనర్ శ్రీధర్ ఎగ్జిక్యూటివ్ అధికారి రమాదేవిలు శనివారం ఆహ్వానం అందించారు. వారు శనివారం నాడు అసెంబ్లీ ప్రాంగణంలో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను కలిసి స్వామివార్ల కళ్యాణ పత్రికను అందజేశారు. 7 వ తేదీన శ్రీరామ పట్టాభిషేకం కన్నుల పండుగగా జరుగుతుందని, ఆ కార్యక్రమంలో కూడా పాల్గొనాలని వేదపండితులు కోరారు.

## పంట నష్ట నివేదికను ప్రభుత్వానికి అందజేస్తాం

**- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

ధర్మపురి ప్రభాతవార్త:



అకాల వర్షంతో నష్టపోయిన రైతుల జాబితాకు సంబంధించిన నివేదికను ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. ధర్మపురి మండలంలో శుక్రవారం కురిసిన అకాల వర్షంతో పంట పొలాలు పాడైపోగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ శనివారం పలు పంట పొలాలను సందర్శించి పాడైన వరి పంటను పరిశీలించారు .మండలంలోని తిమ్మాపూర్, రాయపట్నం, గ్రామంలో కొందరి రైతుల పొలాలను సందర్శించారు. అలాగే పంట నష్ట తీవ్రత గురించి వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టం నివేదిక ప్రభుత్వానికి అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఆర్డిఓ మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, తహసిల్దార్ కృష్ణ చైతన్య, మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తదితరులున్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



సిరిసిల్ల పట్టణంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ పాఠశాల, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లోని పరీక్షా కేంద్రాల్లోని అన్ని గదులను సందర్శించి, పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఎంత మంది హాజరు.. గైర్హాజరు అయ్యారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించవద్దని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

# భారీ వడగళ్ల వర్షంకు నష్ట పోయిన పంటలను పరిశీలించిన కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలోని పలు మండలాలలో భారీగా కురిసిన వడగళ్ల వానకు దెబ్బతిన్న పలు మండలాలలో పంటలను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారుధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో వరిపైరు మరియు వెల్గటూర్ మండలంలోని రాంనూరు గ్రామంలో వరి పైరును పరిశీలించారు.జగిత్యాల్ రూరల్ మండలంలో లక్ష్మి మ్పూర్ గ్రామం లోని వరి మరియు మొక్కజొన్న పంటలను పరిశీలించడం జరిగింది కలెక్టర్ గారి వెంట జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డి ఏ ఓ భాస్కర్, ఎంపీడీవో, ఎమ్మార్వో సంబంధిత అధికారులు పాల్గొన్నారు .

# విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకే విద్యుత్ కన్స్యూమర్ ఫోరం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :




ప్రతి ఒక్కరు కూడా మోటార్లకు కెపాసిటర్ను అమర్చుకోవాలని దాని వల్ల ఎన్నో లాభాలు ఉంటాయని సి.జి. ఆర్.ఎఫ్., చైర్పర్సన్ టిజి. ఎన్పీడీసీఎల్ ఎరుకల నారాయణ అన్నారు. జగిత్యాల పట్టణంలోని సబ్ డివిజన్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోదారుల సమస్యలపై అడిగి తెలుసుకున్నామని రైతులు ప్రతి ఒక్కరు కూడా మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని దాని వల్ల ఎన్నో లాభాలు ఉంటాయని, రైతులకు ఏదైనా విద్యుత్ సమస్యలు గాని ఉంటే వెంటనే విద్యుత్ కన్స్యూమర్ ఫోరం కు తెలియజేస్తే సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.విద్యుత్ సరఫరాలో ఎలాంటి సేవాలోపం ఉన్న ఫోరమునకు ఫిర్యాదు చేయవచ్చునని. మీ ఫిర్యాదును వ్రాత పూర్వకముగా సర్వీసు కనెక్షన్ నెంబర్ మరియు మీ యొక్క పూర్తి చిరునామాతో పోస్టు ద్వారా గాని, మెయిల్ ద్వారా గాని, వ్యక్తిగతంగా గాని, "వాట్సాప్" కు గాని, పై ఆఫీసుకు పంపాలని. ఫిర్యాదు చేయడానికై ఎలాంటి రుసుములు చెల్లించనక్కరలేదని. ఫిర్యాదు చేయుటకు వకీలు (అడ్వకేటు)ను కూడా పెట్టవలసిన అవసరము లేదని అన్నారు. కార్యక్రమంలో ఫోరం సభ్యులు సలంద్ర రామకృష్ణ, లకావత్ కిషన్, మర్రిపల్లి రాజ గౌడ్, జగిత్యాల ఎస్సీ. సలియా నాయక్, ఎడీఈ. జవహర్ లాల్ నాయక్, ఏఈలు, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి నేతల సంబురాలు

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:



కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జోడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారంగా తెలంగాణ శాసన సభలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించిన సందర్భంగా ఐఎన్టియుసి ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 ఆపరేషన్స్ సైట్ ఆఫీస్లో సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు చిత్ర పటాలకు వారు ఐఎన్టియుసి ఆర్జీ 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి పాలాభిషేకం చేశారు. గత 30 సంవత్సరాల నుంచి సబ్బండ వర్గాలు ఆశించిన వర్గీకరణ బిల్లును సాహసోపేతంగా ప్రవేశపెట్టి ఆమోదం చేయడం సింగరేణిలో ఉద్యోగులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని ఫిట్ కార్యదర్శి వెంకటస్వామి గౌడ్, సలీం, ప్రవీణ్ రెడ్డి, ఆరీఫ్, రవి కుమార్, కొండల్ రెడ్డి, చంద్రశేఖర్, తిరుపతి, తిరుమలేష్, సతీష్, రాజన్న, శ్రీనివాస్ తదితరులున్నారు.

# యువతలో నుంచే మంచి నాయకుడు ఎదగాలి

మంచిర్యాల ఆర్డీఓ గూడూరి శ్రీనివాస రావు

గోదావరిఖని, ప్రభాతవార్త:







యువతలో నుంచే మంచి నాయకుడు ఎదగాలని మంచిర్యాల ఆర్డీఓ, సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ గూడూరి శ్రీనివాస రావు అన్నారు. గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పెద్దపల్లి నోడల్ జిల్లాకు సంబంధించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025 మెగా ఈవెంట్ రెండో రోజు శనివారం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. భారతదేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితుల్లో మార్పు తెగలిగే శక్తి యువతలో దాగి ఉందని అన్నారు. ప్రపంచంలో అత్యధిక యువతను కలిగి ఉన్న భారత దేశంలో ఈ దేశ భవిష్యత్ను నిర్ధారించే శక్తి యుక్తులను వెలికి తీయడంలో భాగంగా, యువతలో నాయకత్వాన్ని పెంపొందించుకుని క్రమంలో భాగంగా యువ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించడం యువతకు కోసం కేంద్ర యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ డిజైన్ చేసిన అత్యుత్తమ కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఐడి కాలేజీ నుంచి ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మి మ్నరసయ్య, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ అనంతుల సతీష్ కుమార్ ప్రత్యేక పరిశీలకులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ సుబ్బారావు వ్యాఖ్యాత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెజె కిషన్ ఓజా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎం.నరేష్, డాక్టర్ డి.కిరణ్మయి, ఎన్సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ బి.తిరుపతి, డాక్టర్ శారద, డాక్టర్ శంకరయ్య, డాక్టర్ అజయ్ కుమార్, శ్రీదేవి, డాక్టర్ స్రవంతి, సమత, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సురేష్, డాక్టర్ రవీందర్, కిరణ్ కుమార్ తదితరులున్నారు.

# గత ప్రభుత్వ నిరక్ష్యంల్ల వల్లనే నీరు లేకుండా గోదావరి నది

ఎన్ఎస్యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటమ్ ఉదయ్ రాజ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

గ్గత ప్రభుత్వ నిరక్ష య్ఠం వల్లనే ప్రస్తుతం గోదావరిలో నీరు లేదని ఎన్ఎస్యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటమ్ ఉదయ్ రాజ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కౌటం సతీస్ అన్నారు. గోదావరిఖని ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కొంత మంది బిఆర్ఎస్ నాయకులు గోదావరి నది కెసిఆర్ సిఎంగా ఉన్నప్పుడు నిండుగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎడారిలా మారిందని ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు గోదావరి గోస పేరుతో యాత్రలు చేస్తున్నారని, వంద ఎలుకలు తిని పిల్లి కాశీయాత్రకు వెళ్లినట్లు వారి యాత్ర ఉందని విమర్శించారు. గోదావరిలో నీరు లేకపోవడానికి బిఆర్ఎస్ అసమర్ధ పాలనలో జరిగిన నాణ్యత లోపం వల్లనే ఇప్పుడు ఈ పరిస్థితి ఏర్పడిరదని, నాణ్యత లోపంతో నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్ట్ కుంగిపోవడమే కారణమని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ నిరక్ష య్ఠం వల్ల జరిగిన దీనిపై అనవసరమైన రాజకీయాలు చేయకుండా మంత్రి శ్రీధర్బాబు సహకారంతో ఎగువ ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి నీరు విడుదల చేయించి సింగరేణి ఇన్టెక్ బోర్స్ ఉన్న ప్రాంతాల్లో నీరు నిలువ చేసి స్వయంగా ప్రొక్లెయిని నడిపి ట్రెంచ్ ఏర్పాటు చేసి కార్మికులపై తనకున్న ప్రేమను చాటే విధంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కృషి చేశారని అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ విషయంలో చిత్తశుద్ధి ఉంటే శాస్త్రీయ పరమైనటువంటి చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో నాయకులు ఎండి.నజీముద్దీన్, కెబెరిమల్ల రాజ్కుమార్, చొప్పరి శ్రీనివాస్, కెబెరిమల్ల దుర్గాప్రసాద్, ప్రశాంత్, దూళికట్ట సతీష్, ఎండి.గౌస్, అల్లి శంకర్, అశోక్, ఎల్లేష్ తదితరులున్నారు.

# సమస్యల పరిష్కారంలో విఫలం

ఎస్సిఇయు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి యాజమాన్యం, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి విమర్శించారు. శనివారం సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 3, సిఎస్పి 1లలో కార్మికులతో ఆయన మాట్లాడారు. యాజమాన్యం సింగరేణి స్కూల్స్ను ఆధునీకరిస్తామని, సిబిఎస్ఇ సిలబస్ ప్రవేశపెడతామని చెప్పి ఇప్పటివరకు ప్రవేశపెట్టకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. యువ కార్మికులు, వారి పిల్లల చదువుల కోసం ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, 2025 సంవత్సరంలో ఖచ్చితంగా స్కూల్లన్ని ఆధునికరించి, సిబిఎస్ఇ సిలబస్తో ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సింగరేణి హాస్పిటల్ను ఆధునీకరిస్తామని చెప్పి యజమాన్యం ప్రకటనలకే పరిమితమవుతూ కాలయాపన చేస్తున్నారని, కార్మికులు వారి ఇంటికి కుటుంబ సభ్యులు రిఫెరల్పై కార్పొరేట్ హాస్పిటల్కు వెళితే అక్కడ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అనేక సందర్భాలలో ఫోన్లు చేసి ఇబ్బంది పడుతున్న పరిస్థితి మాకు తెలుసు అని, తీరా ట్రీట్మెంట్ జరిగి ఇంటికి వచ్చి డ్యూటీ చేస్తున్న సమయంలో జీతాలలో కోత విధిస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో కంపెనీ ఉత్పత్తిలో లాభాలలో భాగస్వామ్యం ఉన్న కార్మిక కుటుంబ సభ్యుల విద్యా, వైద్యం పట్ల యజమాన్యం నిరక్ష య వైఖరి పూర్తిస్థాయిలో కనబడుతుందని, కార్మికులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ఎంతటి ఖర్చుకైనా వెనుకాడేది లేదని చెప్తున్నా యజమాన్యం ఈ విషయాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అధ్యక్షులు ఆరెపల్లి రాజమోళి, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరి రావు, ఉపాధ్యక్షులు సిహెచ్.వేణుగోపాల్ రెడ్డి, దాసరి సురేష్, తుమ్మల కృష్ణారెడ్డి, రమేష్, జలగం సత్యనారాయణ తదితరులున్నారు.

# రాజకీయంగా దెబ్బతీసేందుకే తప్పుడు ప్రచారం

మర్రిగడ్డ మాజీ సర్పంచ్ జలపతి

చందుర్తి మార్చి 22 ప్రభాతవార్త:

తనను రాజకీయంగా అణచివేసేందుకే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామ మాజీ సర్పంచ్ నేతికుంట జలపతి అన్నారు, శనివారం ఆయన మాట్లాడుతూ మర్రిగడ్డ గ్రామంలో 117 సర్వే నెంబర్ లో 12 మందికి సంబంధించిన 8 గుంటల భూమిని 2023 సంవత్సరం ఏప్రిల్ నెలలో మార్కెట్ విలువ ప్రకారం కొనుగోలు చేసినప్పటికీ మెండే గంగయ్య అనే వ్యక్తి ఈ భూమి తనదంటూ తరచూ ఉన్నతాధికారుల దగ్గరికి వెళ్లి ఫిర్యాదు చేస్తున్నాడని ఈ సంఘటనపై చందుర్తి అధికారులు విచారణ చేపట్టగా భూమి కొనుగోలు పత్రాలు చూసి తనవైపే న్యాయం ఉందని చెప్పడం జరిగిందన్నారు, భూమి అమ్మి డబ్బులు తీసుకుని ఏలాంటి ఆధారం లేకుండా సమాజంలో తనను ఇబ్బంది పెట్టాలని గంగయ్య ఒకరిద్దరూ తో కలిసి ఇబ్బందులు పెడుతున్నారన్నారు, తనను ఇబ్బందులకు గురి చేస్తున్న గంగయ్య పై ఉన్న అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం

**రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తామని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తూ కె.నాగరాజు గుండెపోటుతో మరణించగా, ఆయన భార్య విజయ కుమారికి భద్రత ఎక్స్గ్రేషియా నుంచి 7,84,762 రూపాయల చెక్ను రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మరణించిన హెడ్ కానిస్టేబుల్ కె.నాగరాజు కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సిపి అడిగి తెలుసుకోవడంతోపాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసే విధంగా చూస్తామని తెలిపారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడంతోపాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎఓ శ్రీనివాస్, సూపరిండెంట్ సంధ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్...**

మనకొండూర్, ప్రభాతవార్త:

జాతీయ ఉపాధి హామీ కూలీల పెండింగ్ వేదనాలు వెంటనే ప్రభుత్వం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయి కంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయికంటి



శ్రీనివాస్ ఉపాధి హామీ పనులను సందర్శించారు. ఈ సందర్భంగా రాయికంటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ఆరు వారాలుగా కూలి డబ్బులు రావడంలేదని, రోజు వంద రూపాయల నుండి 150 రూపాయల కూలి మాత్రమే పడుతుందన్నారు. అధికారులు పనిచేసే చోట టెంట్లు,మంచినీటి సౌకర్యం కల్పించడం లేదని,తట్టలు, పార పనిముట్లు అందించడం లేదన్నారు. ఉపాధి కూలీలకు రోజు 600 రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ కు సైతం మూడు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదని పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు.. ఉపాధి కూలీలకు వారం లోపల కూలి ఇవ్వాలని చట్టం లో పొందుపరిచినప్పటికి 6 వారాల నుండి కూలీ డబ్బులు చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. పెండింగ్ వేతనాలు మూలంగా కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,తక్షణమే కూలీలకు రావాల్సిన డబ్బులను చెల్లించాలని అన్నారు. లేనియెడల ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## జిల్లా జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

క్షణికావేశంలో తప్పులు చేసి జైలుకు వచ్చిన ఖైదీలు పరివర్తన చెంది జీవితం నుండి బయటికి వెళ్లే సమయంలో సత్ప్రవర్తన కలిగిన వారిగా సమాజంలో నిలవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వెంకటేష్ అన్నారు. శనివారం జిల్లా జైల్లో న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా న్యాయ సేవాదికర సంస్థ కార్యదర్శి స్వప్న రాణి తో కలిసి పాల్గొన్నారు. ముందుగా జైలులో ఖైదీల యోగ క్షేమాలను, భోజన వసతులు, న్యాయ



సేవా, ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తరువాత జైలు లో కాంటీన్, జైలు ఆసుపత్రి ,ములాఖత్ ఫోన్ సౌకర్యం, లైబ్రరి,వంటశాల,జైలు ఇండస్ట్రీ లలో పనితీరు బాగా జరుగుతుందని అధికారులను అభినందించారు. అనంతరం ఖైదీలకు ఫోక్సో యాక్ట్, మోటార్ వెహికల్ యాక్ట్ ,సీనియర్ సిటిజన్ ఆక్ట్ మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం , 498తి త్మ్రి చట్టాలపై అవగాహన కల్పించారు . మహిళా జైలు ను కూడా సందర్శించి మహిళా ఖైదీలతో మాట్లాడుతూ వారి యొక్క కేసు వివరాలను, బాగోగులను జైలు లో వారికీ కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు . జైలు లో మహిళా ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రవేట్ లాయరు ను పెట్టుకునే స్తోమత లేని ఖైదీలకు ప్రభుత్వ లాయర్ ను నియమిస్తామని తెలుపారు .ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి విజయ్ డేనీ జైలర్స్ శ్రీనివాస్, రమేష్ , డిప్యూటీ జైలర్స్, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రమేష్, సుధాకర్ రెడ్డి, . సంగీత లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లాయర్ తణుకు మహేష్ గార్డింగ్ సిబ్బంది , ఖైదీలు పాల్గొన్నారు.

## కరెంటు షాక్ తగిలి వ్యక్తి మృతి

బోయినిపల్లి, ప్రభాత వార్త:

కరెంటు షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన బోయినిపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.... బోయినిపల్లి మండలం మానువాడ గ్రామానికి చెందిన దాసరి నర్సయ్య (58) అను అతడు తన ఇంటి ముందు ఉన్న మునగ చెట్టు కొమ్మలు కరెంటు తీగలపై పడుతున్నాయని వాటిని కొట్టడానికి చెట్టు పైకి ఎక్కి కొమ్మలు కొట్టగా అందులో ఒక కొమ్మ కరెంటు మెయిన్ తీగపై పడి దాని వలన సదరు నర్సయ్యకు కరెంటు షాక్ తగిలి ప్రమాదవశాత్తు చెట్టు పైనే చనిపోయాడు. మృతుని భార్య దాసరి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

## బిఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం

చిగురుమామిడి, ప్రభాత వార్త:

శనివారం రోజున బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ కి బయలుదేరి వెళ్తున్న చిగురుమామిడి మండల బిఆర్ఎస్వి పార్టీ యూత్ అద్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి, పడాల ఆదిత్యల ను ముందస్తు అరెస్టు చేసి చిగురుమామిడి పోలీసు స్టేషన్లో నిర్బంధించడం జరిగింది. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు నాలుగైదు సార్లు బిఆర్ఎస్వీ నాయకులను అరెస్టు చేయడం జరిగిందని, బిఆర్ఎస్వీ నాయకులకు భయపడుతున్న రెవంతరెడ్డి ప్రభుత్వం,విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయింపు చేస్తా అని మాటయిచ్చి కేవలం 7.53 శాతం నిధులు కేటాయించి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలలో జాప్యం చేస్తూ ప్రశ్నిస్తున్న విద్యార్థులపై అక్రమ కేసులు నమోదు చేస్తూ విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా ఈ దుర్మార్గపు కాంగ్రెస్ పాలనలో విద్యార్థులకు అన్యాయం చేస్తూ సంవత్సరానికి 1లక్ష ఉద్యోగాలు ఇస్తా అని చెప్పి గత ప్రభుత్వం నిర్వహించిన పరీక్ష ఫలితాలను విడుదల చేసి కేవలం నియామక పత్రాలు అందజేసి మా కాంగ్రెస్ పాలనలో ఇన్ని ఉద్యోగాలు అన్ని ఉద్యోగాలు ఇచ్చినాము అని గొప్పలు చెప్పుకుంటున్న అబద్దాల కాంగ్రెస్ పార్టీ, పేరుకేమో ప్రజాపాలన నిజంగా చూస్తే మాత్రం రాక్షస పాలన అని, ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు ధర్నాలు రాస్తారోకోలు చేయకుండా జారి చేసిన సర్క్యులర్ వెంటనే రద్దు చేసి విద్యార్థి సమస్యలు, రాష్ట్రంలో అన్ని విశ్వ విద్యాలయాల్లో నెలకొన్న సమస్య లను తక్షణమే పరిష్కరించాలని చేయలేని పక్షంలో విద్యార్థులంతా ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వం పై మరో భారీ ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నట్లు వారు తెలిపారు.

## లబ్ధిదారులకు ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్ అందజేత

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్ 2020 నందు రెగ్యులరైజేషన్ ఫీజు చెల్లించబడిన వారికి శనివారం మున్సిపల్ కమిషనర్



కెంసారపు సమ్మయ్య లబ్ధిదారులకు మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 31 లోగా రుసుము చెల్లిస్తే 25 శాతం తగ్గింపు ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఆన్ లైన్ లో రుసుము చెల్లించిన వారికి వెంటనే ప్రొసీడింగ్ పత్రాలను అందిస్తామని తెలిపారు. దీనిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారిణి అశ్విని గాంధీ, టౌన్ ప్లానింగ్ కంప్యూటర్ ఆపరేటర్ ఎం. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి లో లవని ప్రియకు ప్రశంసా పత్రం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఇటీవల బాసర పుణ్యక్షేత్రంలోని సరస్వతి కళ్యాణ మండపంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో అద్వితీయ ప్రతిభ కనబరిచి హుజురాబాద్ పట్టణానికి చెందిన నిమ్మటూరి లవని ప్రియ కు సన్మానంతో పాటు ప్రశంసా పత్రం అందుకుంది. ఈ సందర్భంగా ఆమె చేసిన కూచిపూడి నృత్యం అందరిని ఆకట్టుకుంది. పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి ఆమెను ఘనంగా ప్రశంసా పత్రంతో సత్కరించారు. చిన్న



వయసులోనే మంచి నృత్య ప్రదర్శన చేసిన లవని ప్రియ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని స్వామిజీ ఆశీర్వదించారు. లవణి ప్రియను స్వామీజీ సత్కరించడం పట్ల ఆమె గురువు శ్రీనిధి, తల్లిదండ్రులు నిమ్మటూరి రమ - సాయి కృష్ణ, కొండపాక శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, దరుగుల రాకేష్ లు హర్షం వ్యక్తం చేశారు.

## మృతుడి కుటుంబానికి కేంద్రమంత్రి బండి సంజయ్ పరామర్శ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ముదిగంటి విద్యాసాగర్ రెడ్డి తండ్రి



మరణించడంతో శనివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విచ్చేసి వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, రామిడి ఆదిరెడ్డి, పెద్ది మల్లారెడ్డి, ఎనగంటి శ్రీనివాస్, ముత్యాల రవీందర్, బొంగని సదానందం, భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, గొడుగు వినోద్, గోపి, హరీష్, అజయ్, శివ, తిరుపతి రెడ్డి, సతీష్, మారం తిరుపతి రెడ్డి, దసారపు అశోక్, శ్రీనివాస్, కంకల సంతోష్, దామోదర్, ఉడుత కుమార్, అనిల్, బాబురావు, ప్రశాంత్, ముత్యాల సతీష్, కార్యకర్తలు ఉన్నారు.

## డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్న గోపినాథ్

గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త

మండలానికి చెందిన 'ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్' బ్యానర్ కింద సామాజిక, విద్యా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు వాంకుడోతు గోపినాథ్ డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన ఈ ఉపాధ్యాయుడు తన వృత్తిని కొనసాగిస్తూనే పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. కాగా హర్యానా రాష్ట్రంలో ఉన్న మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు కింద గోపినాథ్‌కు డాక్టరేట్ పురస్కారం అందజేసారు. మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు కింద ప్రతి సంవత్సరం వీరు వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అవార్డులు అందజేసే కార్యక్రమంలో భాగంగా శనివారం దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో గోపినాథ్‌కు అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ చైర్మన్, సుప్రీంకోర్టు అడ్వకేట్ డాక్టర్ రామ్ అవతార్‌శర్మ చేతుల మీదుగా ఈ పురస్కారం అందజేసారు. గోపినాథ్ గతంలో డాక్టర్ బిఆర్అంబేడ్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు కూడా అందుకున్నారు. కాగా తాజాగా డాక్టరేట్ పురస్కారం పొందిన గోపినాథ్‌ను ఆయన బంధుమిత్రులు, సహ ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు.

## పెన్షన్ ధరఖాస్తులకు అవకాశం కల్పించాలి

కేసముద్రం, మార్చి 22, ప్రభాతవార్త

ఆసరా పెన్షన్ మంజూరు కొరకు అర్హులైన వారు ధరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో కొలువుదీరిన ప్రజాప్రభుత్వం వృద్దులు, వికలాంగులు, వితంతువులకు అందించే ఆసరా పెన్షన్ల కోసం ఎంతో మంది ఎదురు చూస్తున్నారని, వారు ధరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఐదేళ్లుగా సదరం క్యాంపుల ద్వారా దివ్యాంగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని, వైకల్య ధృవీకరణ పత్రాలు పొంది ఇప్పటికీ పెన్షన్ పొందే అవకాశం లేక అవస్థలు పడుతున్నారన్నారు. వృద్దులు, వితంతువుల పరిస్థితి కూడా అదే విధంగా ఉందన్నారు. వీరందరికి ప్రస్తుత ప్రజాప్రభుత్వం చేయూతనివ్వాలని, ప్రజా సంక్షేమపథకాల అమలులో పారదర్శకత, జవాబుదారితనం ప్రదర్శించాలని అన్నారు. వీటి అమలుకు ప్రభుత్వాధికారులకు పూర్తిస్థాయిలో నిర్దిష్టమైన మార్గదర్శకాలు, స్వేచ్ఛను ఇవ్వాలని, రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా పథకాలు నిజమైన లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని, అప్పుడే ప్రజల్లో ప్రభుత్వం మీద విశ్వాసం ఏర్పడుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇందిరిమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో చోటు చేసుకుంటున్న రాజకీయ ప్రమేయాన్ని ప్రజలు గమనిస్తున్నారని, కొందరు ఎంపిడిఓలు ఇందుకు తలొగ్గి లబ్దిదారుల పేర్లను ఎంపిక చేసారన్న విషయం ప్రచారమవుతున్నదని, అలాంటి అధికారుల వృత్తి నిబద్ధతను వారికే వదిలేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా సంక్షేమ పథకాల అమలులో ఖచ్చితమైన నిబంధనలు పాటించాలని విష్ణువర్ధన్ కోరారు.